17వ వసంతంలోకి
సూర్య
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
సోమవారం 12 ఫిబ్రవరి 2024
పేజీలు : 11

## ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానం



- బి. నర్సింహా రెడ్డి, మేడ్చల్ సర్కిల్ ఇన్స్పెక్టర్
- సీసీ కెమెరాలు 30 రోజుల వరకు బ్యాకప్ :
- రాత్రి వేళల్లో కూడా రికార్డు
- నిఘా నీడలో యాడారం గ్రామం : సుజాత మల్లిఖార్జున్ రెడ్డి
- రూ.లక్ష 70 వేలతో సీసీ కెమెరాలు ఏర్పాటు

మేడ్చల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 11) :ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని మేడ్చల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.నర్సింహా రెడ్డి అన్నారు. మిగతా 3లో

# ఇరిగేషన్‌లో 'రెవిన్యూ' చేతివాటం

- సర్వే నెంబర్ 194లో నిర్మాణానికి బుర్కాపురం నాళా క్లియరెన్స్
- నాళాలో 43ఫ్లోర్లు పర్మిషన్
- ప్రజల ప్రాణాలతో చెలగాటం
- నాళా కుంగితే నలభై మూడు ఫ్లోర్లు గుబా





మణికొండ, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 11)ః మణికొండ మున్సిపల్‌లోని ఆ నలుగురు సంస్థ నిర్మిస్తున్నటువంటి తొమ్మిది ఎకరాల నిర్మాణంలో భాగంగా బుర్కాపూర్ నాల అడ్డుగా వచ్చిందని తెలిసి కూడా నీటి పారుదల శాఖ వారితో క్లియరెన్స్ తీసుకొని జోరుగా నిర్మాణాలు చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. గత ప్రభుత్వం అండదండలతో వైట్‌కాలర్ నాయకుల అభయ హస్తంతో నాళాలో నిర్మాణం చేస్తున్నారు. నిర్మాణానికి అడ్డుగా ఉన్నా నీటి పారుదల శాఖ అడ్డు తొలగింపు కోసం మండల సర్వేయర్ చకచకా గీతలో మార్పు చేసి క్లియరెన్స్ ఇవ్వడంతో మండల్ సర్వే చూపుతూ ఇరిగేషన్ అధికారులు ఎన్ ఓ సి ఇచ్చారు. రెవిన్యూశాఖ అధికారులు క్లియరెన్స్ ఇవ్వడంతో పరుగున హెచ్ ఎమ్ డి ఎ అధికారులు కళ్లకు గంతలు కట్టిన ట్లు పర్మిషన్లు జారీ చేశారు. గత ఆర్‌డిఓ ఇదే ల్యాండ్ నాలలో కలుపుకొని నిర్మాణం చేస్తున్నారని కూల్చివేత చేసిన వారు ఇప్పుడు ఒప్పుగా ఎలా మార్చారు. కాసులు భారీ మొత్తంలో చేతులు మారడంతో కొందరు అధికారులు నిర్మాణానికి పచ్చ జెండా ఉపారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ఆర్‌డిఓ చంద్రకళ ఉన్నపుడు అవనీతికి ఉక్కుపాదం మోపి ఇదే సర్వే నెంబర్ 194లో నిర్మాణాలు అడ్డుకొని నిర్మాణం సంస్థ ఏర్పాటు చేసిన బ్లూ షీటులు తొలగించారు. ఇప్పుడు అదే స్థలంలో నిర్మాణానికి పెద్ద ఎత్తున తొవ్వకాలు జరుగుతున్న వైనం అప్పుడు తప్పు ఇప్పుడు ఒప్పుగా మారిన స్థలం. ఇక్కడ గజము స్థలము లక్ష లు రూపాయలు పలుకుతున్న భూమని బకాసురులు నాలతో సహ మింగుతున్న ఏమి ఎరగనట్టు చూస్తున్నారు రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులు. ఇరిగేషన్ ఎన్‌ఓసిలు ఇస్తుపోతున్నారు దీని వల్ల విచ్చలవిడిగా నాళాలు, చెరువులు కబ్జాదారుల వలలో విలవిలలాడుతున్నాయి. ఉన్నతాధికారులు ఎడి సర్వే చేసి అవినీతి తీరు వెలికి తీసి ప్రభుత్వ స్థలాలు, నాళాలు, చెరువులు కాపాడి ముందుతరాలకు చెరువులు, నాళాలు పోటోలలో చూపించి చెప్పుకునే విధంగా చెయ్యొద్దని స్థానికులు కొరుతున్నారు.

## పేదవాడికి నాణ్యమైన వైద్యం

### ఎమ్మెల్యే సబితా రెడ్డి

భద్రయ్య కుటుంబ సభ్యులు సేవా దృక్పథంతో బ్రైట్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్



బాలాపూర్ మేజర్ న్యూస్(ఫిబ్రవరి 11); ప్రైవేటు ఆసుపత్రులు పేదవారికి చౌక ధరలో నాణ్యమైన వైద్యం అందించాలని తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఆదివారం నాడు మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బ్రైట్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించి జ్యోతి ప్రజ్వలన చేశారు.



### మేడ్చల్ మున్సిపాలిటీలో

## అక్రమ కట్టడాల జోరు

- పట్టించుకోని మున్సిపల్ అధికారులు
- రెచ్చిపోతున్న బిల్డర్లు
- కట్టల మాటున అక్రమ కట్టడాలు
- మేడ్చల్‌లో పుట్టగొడుగుల్లా అక్రమ భవన నిర్మాణాలు
- ముడుపుల కోసమే అధికారుల మౌనం
- అధికారుల పర్యవేక్షణ కరవు
- టౌన్ ప్లానింగ్ సిబ్బంది వసూళ్ల జోరు

11లో



# భారీగా తహసీల్దార్లు,ఎంపిడిఓల బదిలీలు




వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి11)ఃపార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ప్రభుత్వం బదిలీలను చేపట్టింది. శనివారం పలువురు తహసీల్దార్లను,బదిలీ చేస్తూ సీసీఎల్ ఉత్తర్వులు జారీచేసింది.అదే విధంగా పలువురు ఎంపిడిఓలను బదిలీ చేస్తూ పంచాయతీరాజ్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

★తహసీల్దార్ల బదిలీలు....జిల్లాలో పని చేస్తున్న నలుగురు తహసీల్దార్లను ఇతర జిల్లాలకు బదిలీ చేయగా, జిల్లాకు ఐదుగురు తహసీల్దార్లు ఇతర జిల్లాల నుంచి బదిలీపై వచ్చారు. బషీరాబాద్ తహసీల్దార్ పనిచేస్తున్న వెంకట్ స్వామిని సంగారెడ్డి జిల్లాకు, తాండూరు ఆర్డీవో కార్యాలయంలో డీఏవోగా పనిచేస్తున్న మహేశ్ గౌడ్ నల్లగొండ జిల్లాకు, కలెక్టరేట్లో సూపరింటెండెంట్ కె. శ్రీనివాస్‌ను నారాయణపేట్ జిల్లాకు, కలెక్టరేట్ సూప రింటెండెంట్‌గా పని చేస్తున్న నైమత్లీని నారా యణపేట్ జిల్లాకు బదిలీ చేశారు. నల్గొండ జిల్లా గట్టుప్పల్ తహసీల్దార్ గా పని చేస్తున్న వి. లావ ణ్యను, సంగారెడ్డి జిల్లాకలెక్టరేట్ సూప రిం టెండెంట్‌గా పని చేస్తున్న నఫీస్ ఫతిమాను, సంగారెడ్డి జిల్లా హత్నూర తహసీల్దార్ పని చేస్తున్న ఎస్.సంధ్యను, నారాయణపేట్ జిల్లా ఉట్కూర్ తహ సీల్దార్ పని చేస్తున్న కె.శివశ్రీనివాసును, సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ తహసీల్దార్గా పని చేస్తున్న గౌరీవత్సలను వికారాబాద్ జిల్లాకు బదిలీ చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. మిగతా 3లో

# భక్తిశ్రద్ధలతో గరిగుట్ట పెద్దమ్మ జాతర

## - వేలమంది పాల్గొన్న భక్తులు - పోతురాజుల విన్యాసాలతో అమ్మవారికి బోనాలు







జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి11):భక్తిశ్రద్ధలతో గరిగుట్ట పెద్దమ్మ తల్లికి బోనాలు సమర్పించారు భక్తులు.నగర శివారు ప్రాంతాల నుండి తరలి వచ్చిన భక్తులు ఆహ్లాదకర వాతావరణం అటవీ ప్రాంతంలో వెలసిన గరిగుట్ట పెద్దమ్మ తల్లినీ దర్శించుకోని మొక్కులు తీర్చుకున్నారు.దట్టమైన అడవిలో నెలకొన్న అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తుల కోసం పహాడీ షరీఫ్ పోలీస్ అధికారులు ఎస్సై భాస్కర్ వారి సిబ్బంది,జల్ పల్లి మున్సిపల్ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.గరిగుట్ట పెద్దమ్మ తల్లి అమ్మవారి 46వ కళ్యాణ మహోత్సవంలో భాగంగా కరణ్ కోట్ విఠల్ బాబా ఆదివారం ఉదయం 6గంటలకు అమ్మవారి పుట్ట బంగారం కమ్ముటతో ప్రారంభించిన జాతర,మధ్యాహ్నం 1:30గంటలకు అమ్మవారి తోట్టెల ఊరేగింపు,పోతరాజుల విన్యాసాలతో భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.సాయంత్రం 4:గంటలకు అమ్మవారికి భక్తులు వడిబియ్యాలు పోసి, పటాలు వేసి అమ్మవారిని శాంతింప చేశారు.ఈ సందర్భంగా అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఉన్న సమ్మక్క సారక్కల దిమ్మల చుట్టూ ప్రదక్షిణాలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.జాతరకు వచ్చిన భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి ఆలయ ప్రాంగణంలో వంటావార్పు చేసుకొని అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు.ఈ కార్యక్రమంలో జల్ పల్లి మున్సిపల్ కౌన్సిలర్ బుడుమల యాదగిరి,బిఆర్ఎస్ యువ నాయకులు యాంజల అర్జున్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మాడ్గుల మండలంలో రూ.2కోట్ల 60లక్షలతో సిసి రోడ్ల మంజూరు

## - కల్వకుర్తి నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు శ్రీకారంతో కాంగ్రెస్ ప్రజాపాలన ఆరంభమైంది
## - మండలంలో సిసిరోడ్ల మంజూరుకు కృషిచేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి ప్రజల తరపున కృతజ్ఞతలు
## - వివరాలు వెల్లడించిన మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 11): కల్వకుర్తి నియోజకవర్గంలోని వివిధ మండలాలే కాకుండ మాడ్గుల మండలంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామి పథకం ద్వారా 52 సిసిరోడ్ల నిర్మాణానికి 2కోట్ల 60లక్షల రూపాయల నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు వెలువరించినట్లు మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాలు, తాండాలలో ప్రజలకు అవసరమైన మౌళిక వసతుల కల్పన, సమస్యల పరిష్కారానికి చొరవచూపాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్ళిన వెంటనే స్పందించి 52 సిసి రోడ్లను జిల్లా కలెక్టర్ కె. శంశాంక ద్వారా మంజూరుచేయించినందుకు మండల ప్రజలందరి తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. ఈ మేరకు ఆదివారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ మహత్మాగాంధీ జాతీయ ఉపాధిహామి ద్వారా అందుగుల గ్రామంలో రెండు సిసి రోడ్లకు గాను 10లక్షల రూపాయలు, అన్నెబోయిన్‌పల్లిలో 5లక్షలు, అంతంపేటలో 5లక్షల రూపాయలు, అప్పారెడ్డిపల్లిలో రెండు సిసి రోడ్లకు 10లక్షల రూపాయలు, ఆర్కపల్లిలో రెండు సిసి రోడ్లకు గాను 10లక్షల రూపాయలు, అవురుపల్లిలో రెండు సిసిరోడ్లకు గాను 10లక్షల రూపాయల నిధులు మంజూరుచేయడం జరిగిందని వివరించారు. అదేవిధంగా బ్రాహ్మణపల్లిలో రెండు సిసి రోడ్ల నిర్మాణానికి 10లక్షల రూపాయలు, దొడ్లపహాడ్‌లో 5లక్షలు, ఫిరోజ్‌నగర్‌లో 5లక్షలు, గిరికొత్తపల్లిలో రెండు సిసి రోడ్లకు గాను 10లక్షల రూపాయల నిధులు, గుడితాండలో 5లక్షల రూపాయలు, ఇర్విన్‌లో నాలుగు సిసి రోడ్లకు గాను 20లక్షల రూపాయల నిధులు ఎమ్ఎన్ఆర్ఈజిఎస్ నిధుల ద్వారా మంజూరు అయినట్లు భట్టు కిషన్‌రెడ్డి తెలిపారు. అదే విధంగా ఇర్విన్ గ్రామపంచాయతి పరిధిలోని రెడ్డిపురంలో 5లక్షలతో సిసిరోడ్డు నిర్మాణం, అదే విధంగా ఇదే గ్రామంచాయతిలోని దిల్‌వార్‌ఖాన్‌పల్లిలో 5లక్షల రూపాయలతో, గాంగ్యనగర్‌తాండలో 5లక్షల రూపాయలతో సిసి రోడ్ల నిర్మాణాలకు నిధులు మంజూరైనట్లు వివరించారు. అంతేగాకుండ జయరాంతాండలో 5లక్షలతో సిసిరోడ్డు, కలకొండలో రెండు సిసిరోడ్లకు 10లక్షల రూపాయలు, కాశగూడెంలో 5లక్షల రూపాయలు, కొర్రతాండలో 5లక్షల రూపాయలు, కొత్తబ్రాహ్మణపల్లిలో రెండు సిసిరోడ్లకు గాను 10లక్షల రూపాయలు, కూభ్యతాండలో 10లక్షలతో , కొల్కులపల్లిలో 10లక్షల రూపాయలతో రెండు సిసి రోడ్ల నిర్మాణాలకు నిధులు మంజూరైనట్లు తెలిపారు. అదే విధంగా మాడ్గులలో మూడు సిసిరోడ్లకు 15లక్షల రూపాయలు , పెద్ద మాడ్గులలో 5లక్షలతో, నాగిల్లలో 5లక్షల రూపాయలతో సిసి రోడ్డుతో పాటు నల్లజెర్వులో 5లక్షలు, నల్లవారిపల్లిలో 5లక్షలు , నర్సాయపల్లిలో రెండు సిసిరోడ్లకు గాను 10లక్షలు, నర్సంపల్లిలో 5లక్షలతో, పకీరతాండలో రెండు సిసిరోడ్లకు 10లక్షల రూపాయలు, పల్గుతాండలో 5లక్షలు, రాందుగ్యాలలో 5లక్షలు, సంద్రాల్లగడ్డతాండ జి.పిలో రెండు సిసి రోడ్లకు గాను 10లక్షలు, సుద్దపల్లి జి.పిలో 5లక్షల రూపాయలతో కలిపి మాడ్గుల మండలంలో 52 సిసిరోడ్లకు గాను 2కోట్ల 60లక్షల రూపాయల నిధులు మంజూరు చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి తెలిపారు. మాడ్గుల మండల ప్రజల ఇబ్బందులను గుర్తించి సిసిరోడ్ల మంజూరుకు కృషిచేసిన కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి, నిధులు మంజూరుచేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్ శశాంకలకు ప్రజలందరికి తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు భట్టు కిషన్‌రెడ్డి వివరించారు.

### కాంగ్రెస్ ప్రభుత్వాల హాయంలోనే మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట : కెఎన్ఆర్ సేవా దళం వ్యవస్థాపక అధ్యక్షులు బాబా



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 11): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు మొదలు ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వరకు కాంగ్రెస్ ప్రభుత్వాల హాయంలోనే ముస్లీం, మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట వేసినట్లు కెఎన్ఆర్ సేవా దళం వ్యవస్థాపక అధ్యక్షులు మహ్మద్ బాబా అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ముస్లిం మైనారిటీల సంక్షేమానికి 2262 కోట్ల నిధులు బడ్జెట్‌లో కేటాయించడమే ఇందుకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. శనివారం ప్రవేశపెట్టిన తెలంగాణ బడ్జెట్‌లో ముస్లీం, మైనార్టీల సంక్షేమానికి 2వేల 262కోట్ల రూపాయలను ప్రభుత్వం కేటాయించడంపై హర్షం వ్యక్తం చేస్తూ ఆయన మేజర్‌న్యూస్‌తో మాట్లాడారు. ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావ అనంతరం గడిచిన పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో ముస్లిం మైనార్టీలను పట్టించుకోలేదని, 12 శాతం రిజర్వేషన్ అమలుచేస్తామని చెప్పి మైనార్టీలను బిఆర్ఎస్ ప్రభుత్వం మోసగించగా ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం దివంగత మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ రాజశేఖర్‌రెడ్డి ముస్లీం, మైనార్టీలకు 4శాతం రిజర్వేషన్‌ను అమలుచేసినట్లు ఆయన గుర్తుచేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ముస్లీం, మైనార్టీలను కేవలం ఓటుబ్యాంకుగానే వాడుకుంటూ ఏనాడు వారి సంక్షేమానికి బడ్జెట్‌లో నిధులు కేటాయించలేదని బాబా విమర్శించారు. రాష్ట్ర బడ్జెట్‌లో ముస్లీం, మైనార్టీల సంక్షేమానికి 2262 కోట్ల నిధులు కేటాయించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విర్కమార్కలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి



ఇబ్రహీంపట్నం,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 11): రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృాఎతి చెందిగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలైన సంఘటన ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం రాత్ర చోటుచేసుకుంది. ఆదివారం ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసులు తెలిపిన ప్రకారం ఇలా ఉన్నాయి. శ్రీ చైతన్య కళాశాల క్యాంటీన్లో పనిచేస్తున్న సగినాల భూతప్ప (30) అనే యువకుడు ఓ మోటార్ సైకిల్ పై ఇబ్రహీంపట్నం వచ్చి పనులు ముగించుకొని తిరుగు ప్రయాణంలో వెళ్తుండగా ఉప్పరిగూడ క్రాస్ రోడ్ సమీపంలో డివైడర్ ను ఢీకొనడంతో కిందపడి తలకు గాయాలై అక్కడికక్కడే మృాఎతి చెందినట్లు, మరో ఇద్దరికి తీవ్ర గాయాలైనట్లు తెలిపారు. తక్షణమే సంఘటన స్థలానికి పర్యటించి రోడ్డు ప్రమాదం గల కారణాలు పరిశీలించి మృాఎతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఈ సంఘటనపై బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై రామకృా ఎష్ణ తెలిపారు.

# బైక్‌ను ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు

## - ఇద్దరికీ తీవ్ర గాయాలు









ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 11) ఆమనగల్లు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో జాతీయ రహదారిపై ఆదివారం సాయంత్రం ఆర్టీసీ బస్సు బైక్ ను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో బైక్ పై ప్రయాణిస్తున్న ఆమనగల్లు మండలం వేములకుంట తండాకు చెందిన చంద్రు, బుజ్జి లు తీవ్రంగా గాయపడ్డారు. పట్టణంలోని వెంకటేశ్వర స్వామి ఆలయం వైపు నుండి బైక్ పై వచ్చి రోడ్డు క్రాస్ చేస్తున్న వారిని హైదరాబాద్ నుండి కల్వకుర్తి వైపు వెళ్తున్న కల్వకుర్తి డిపో ఆర్టీసీ బస్సు ఢీ కొట్టినది. ప్రమాదంలో గాయపడిన వారిని ప్రభుత్వాసుపత్రిలో ప్రాథమిక చికిత్స నిర్వహించిన అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాదుకు తరలించారు. సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# పేదవాడికి నాణ్యమైన వైద్యం

**మొదటిపేజీ తరువాయి...** అనంతరం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద ప్రజలకు వైద్యం అందించడంలో ప్రైవేటు ఆసుపత్రులు అందుబాటులో ఉండాలని ఆకాంక్షించారు. బ్రైట్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ యజమాన్యం భద్రయ్య కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు. డాక్టర్ ప్రవీణ్ మాట్లాడుతూ... వివిధ విభాగాలలో స్పెషలిస్టులతో వైద్యం అందించాలని ప్రతి ఒక్కరికి సేవా చేయాలనే దృక్పథంతో ముందుకు వచ్చానని పేరుపేరునా ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించాలని ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఇబ్రహిం శేఖర్ పెద్ద బావి ఆనంద రెడ్డి, ఫ్లోర్ లీడర్ సూర్ణ గంటి అర్జున్, పెద్ద బావి శ్రీనివాసరెడ్డి, బి ఆర్ ఎస్ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి, లిక్కి కృష్ణారెడ్డి, బోయ పల్లి శేఖర్ రెడ్డి, బిమిడి జంగారెడ్డి, ఏనుగు రామిరెడ్డి, బొద్ర మోని రమేష్ ముదిరాజ్, శ్రీనివాస్ రాజు, పెద్ద బావి మహేందర్ రెడ్డి, సోషల్ మీడియా నియోజకవర్గ కన్వీనర్ సాంబశివ, కార్యకర్తలు స్పెషలిస్ట్ డాక్టర్లు సంతోష్, బ్రహ్మ ప్రసాద్, అరబిక్ నాయక్ భద్రయ్య కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానం

- బి. నర్సింహా రెడ్డి, మేడ్చల్ సర్కిల్ ఇన్స్పెక్టర్
- సీసీ కెమెరాలు 30 రోజుల వరకు బ్యాకప్
- రాత్రి వేళల్లో కూడా రికార్డు
- నిఘా నీడలో యాడారం గ్రామం : సుజాత మల్లిఖార్జున్ రెడ్డి
- రూ.లక్ష 70 వేలతో సీసీ కెమెరాలు ఏర్పాటు



మేడ్చల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 11) :ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని మేడ్చల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.నర్సింహా రెడ్డి అన్నారు. మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో, పురపాలక సంఘం పరిధిలో ఉన్న అన్ని ప్రధాన కూడళ్ళ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే భవిష్యత్తులో జరిగే దోపిడీలు, ప్రమాదాలు, అనుమానిత వ్యక్తుల వివరాలను వెంటనే తెలుసుకుని నేర తీవ్రతను దోపిడీలను సీసీ కెమెరాల ద్వారా నివారించవచ్చని సూర్య పత్రిక ద్వారా పురపాలక సంఘం నాయకులకు, కౌన్సిలర్లకు, గ్రామపంచాయతీ పెద్దలకు, నాయకులకు, ఆయా గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం నియమించిన ప్రత్యేక అధికారులకు ఆయన సూచించారు.

**సీసీ కెమెరాలు 30 రోజుల బ్యాకప్ :**

హెచ్ డీ కెమెరాల రికార్డు 30 రోజుల వరకు బ్యాకప్ ఉంటుంది. యాడారం గ్రామంలోని పలు ప్రధాన కూడళ్ల వద్ద ఏర్పాటు చేసిన హెచ్ డీ సీసీ కెమెరాల రికార్డు సామర్థ్యం నెల రోజుల వరకు ఉంటుందని సర్పంచ్ తెలిపారు. అనంతరం ఆ బ్యాకపు భద్రపరుస్తామని వివరించారు.

**రాత్రి వేళల్లో కూడా రికార్డు :**

యాదరం గ్రామంలో మొత్తం 12 ప్రదేశాల్లో రూ. లక్ష 70 వేలతో సీసీ కెమెరాలు అమర్చినట్టు గ్రామ మాజీ సర్పంచ్ సుజాత మల్లిఖార్జున్ రెడ్డి తెలిపారు. ఈ కెమెరాలన్నీ సమర్థవంతంగా పనిచేసేలా తగు జాగ్రత్తలు తీసుకున్నట్టు పేర్కొన్నారు. వీటిని మేడ్చల్ పోలీస్ స్టేషన్లోని సీసీ కెమెరా కంట్రోల్ రూమ్ నుంచి పోలీస్ అధికారులు పర్యవేక్షిస్తారు. ఏ సెంటర్లో నైనా కెమెరా మూవ్ అయ్యే పరిదిలో ఉన్న సూక్ష్మమైన వస్తువును కూడా కంట్రోల్ రూం నుంచి చూడవచ్చు. దీంతో పాటు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మానిటర్ లో ప్రతి కదిలికలను పరిశీలించవచ్చు. ఏ ప్రాంతంలోనైనా జరిగే ప్రమాదాలను అనుమానితుల కదలికలను కెమెరా పనితీరు ద్వారా మానిటర్లో పర్యవేక్షించవచ్చు. ఇప్పటివరకు కేవలం పగటి పూట దృశ్యాలు మాత్రమే స్పష్టంగా కనిపించే పరిస్థితి ఉండేది. ఈ కెమెరాలు రాత్రి వేళల్లో కూడా తమ పనితనం చూపిస్తాయని స్పష్టంగా రికార్డు చేస్తాయని ఆమె పేర్కొన్నారు.

**నిఘా నీడలో యాడారం గ్రామం : సుజాత మల్లిఖార్జున్ రెడ్డి**

యాడారం గ్రామం సీసీ కెమెరాల నిఘాలోకి వెళ్లిపోయింది. కొన్ని ముఖ్యమైన కూడళ్లు, ప్రధాన రహదారుల్లో మొత్తం గ్రామం కవరయ్యేలా గ్రామ మాజీ సర్పంచ్ సుజాత మల్లిఖార్జున్ రెడ్డి 12 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించారు. ఈ సీసీ కెమెరాలను మేడ్చల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆదివారం ప్రారంభించారు. దీంతో గ్రామంలోని ఆయా ప్రాంతాల్లోని ప్రతి చిన్న కదలికను సీసీ కెమెరాలు క్యాప్చర్ చేసే విధానాన్ని ఆయన పరిశీలించారు. ఈ సీసీ కెమెరాల ద్వారా గ్రామంలోకి ప్రవేశించే వారు తిరిగి వెళ్లే వారిని ఇట్టే గుర్తుపట్టవచ్చు. ముఖ్యంగా రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో చోరీలకు పాల్పడే వారిని పసిగట్టడమే కాకుండా అనుమానిత వ్యక్తుల సంచారాన్ని సైతం గుర్తించవచ్చు. మొత్తం మీద మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న యాడారం గ్రామంలోకి ప్రవేశించే వారి కదలికలను కెమెరాలు రికార్డు చేస్తున్నాయి.

### అనుమానితులను కంట్రోల్ రూమ్ నుంచి పరిశీలన : బి. నర్సింహా రెడ్డి, మేడ్చల్ సర్కిల్ ఇన్స్పెక్టర్



హెచ్ డీ సీసీ కెమెరాల ద్వారా యాడారం గ్రామంలో ఏ కూడలిలోనైనా అనుమానిత వ్యక్తులు తిరిగిన ఎక్కడైనా అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకున్న చోరీలకు పాల్పడ్డా, రోడ్డు ప్రమాదాలు జరిగిన మేడ్చల్ పోలీస్ స్టేషన్లో ఉన్న కంట్రోల్ రూం ద్వారా ఆ ప్రదేశం గుర్తించి ఘటనను జూమ్లో ఎల్సీడీ మానిటరింగ్లో చేయవచ్చును. అనుమానితులు, నిందితులను వెంటనే పోలీసులు అదుపులోకి తీసుకునే అవకాశం ఉంటుంది. రోడ్డు ప్రమాదం జరిగితే వెంటనే క్షతగాత్రులు పరిస్థితిని పరిశీలించి పోలీస్ స్టేషన్ కు, పెట్రో మొబైల్కు సమాచారాన్ని ఇచ్చి క్షణాల వ్యవధిలో ఘటన స్థలానికి పోలీసులు చేరుకొని క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించవచ్చు. అనంతరం ఘటన జరిగిన చోట ట్రాఫిక్ ను క్లియర్ చేయవచ్చు. సీసీ కెమెరా 24 గంటలు తాము అందుబాటులో ఉంటామని వేగవంతంగా పనిచేయడానికి సీసీ కెమెరా వ్యవస్థ ఎంతగానో ఉపయోగపడుతుంది.

# డాక్టర్ అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం

## అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య



జ్ఞానమాల కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

మేడిపల్లి మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 11)ః డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలు చిరస్మరణీయమని అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు,నత్తి మైసయ్య అన్నారు. ఈ మేరకు ఆదివారం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కూడలి వద్ద నత్తి మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి జ్ఞానమాల సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జ్ఞానమాల వేసే కార్యక్రమం 260 ఆదివారాలు విజయవంతంగా పూర్తి చేసుకుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషి ఫలితంగానే ఎస్సీ, ఎస్టి ,బీసీ,మైనార్టీలు రిజర్వేషన్లు పొంది ఉద్యోగాలు, ఉపకార వేతనాలు,ప్రభుత్వ పథకాలు అనుభవిస్తున్నారన్నారు కానీ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ సేవలను విస్మరించరాదని, రాజ్యాంగాన్ని ప్రతి పౌరుడు చదవాలని, అంబేద్కర్ చిత్రపటం ప్రతి ఇంట్లో ఉండాలని, ప్రజలలో అవగాహన కల్పిస్తూ అంబేద్కర్ ఆశయ సాధన సంఘం అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం సభ్యులు రాపోలు శ్రీరాములు,జి యాకయ్య,నత్తి విజయ్, అంజయ్య,కొంపెల్లి నరేష్,ఈతకోట గోపాలకృష్ణ, కంచి సతీష్,సవరపు బయన్న, బసూర్ తదితరులు పాల్గొన్నారు.

# భారిగా తహసీల్దార్లు, ఎంపిడిఓల బదిలీలు

***మొదటిపేజీ తరువాయి...***

★ఎంపిడిఓల బదిలీలు....

జిల్లాలో పనిచేస్తున్న 11 మంది ఎంపిడిఓలను ఇతర జిల్లాలకు బదిలీ చేయగా,జిల్లాకు 10 మంది ఎంపిడిఓలు ఇతర జిల్లాల నుంచి బదిలీ పై వచ్చారు.వికారాబాద్ జిల్లాలో ఎంపిడిఓలుగా పనిచేస్తున్న బి.లక్ష్మప్ప, ఎం.ఉమాదేవి, పి.బాలయ్యలను సిద్దిపేట జిల్లాకు, సి.తులసి జయరం,జె.సుధర్శన్ రెడ్డి,ఎం.శేషగిరి శర్మ,కె.తిరుమల స్వామిలను నల్గొండ జిల్లాకు, కె.లక్ష్మీనారాయణను జనగామ జిల్లాకు, పి.శైలాజాను రంగారెడ్డి జిల్లాకు, పి.బాలయ్యను సిద్దిపేట జిల్లాకు,ఎం.సత్తయ్యను సంగారెడ్డి జిల్లాకు బదిలీ చేశారు.రంగారెడ్డి జిల్లాలో ఎంపిడిఓలుగా పనిచేస్తున్న బి.నర్సింలు, జి.విజయలక్ష్మీ,జి.హరీష్ కుమార్,కె.వినయ్ కుమార్, కె.రామ క్రిష్ణ,జె.రాఘవులు, సి.అనురాద, హెచ్. మహేష్ బాబులను వికారాబాద్ జిల్లాకు బదిలీ చేశారు.సంగారెడ్డి జిల్లాలో ఎంపిడిఓలుగా పనిచేస్తున్న ఎ.రాములు, ఎ.విశ్వప్రసాద్లను వికారాబాద్ జిల్లాకు బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# మేడ్చల్ జిల్లాలో... ఎంపీడీఓల బదిలీలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(ఫిబ్రవరి,11): తెలంగా ణలో ఎన్నికల బదిలీలు కొన సాగుతున్నాయి. సొంత జిల్లా లో పని చేస్తున్న వారితోపాటు మూడేళ్లకు పైగా ఒకే చోట పనిచేస్తున్న ఉద్యోగులను ఇతర జిల్లాలకు బదిలీ చేయాలని డిసెంబరులో ఎన్నికల సంఘం (ఈసీ) అన్ని రాష్ట్రాలను ఆదేశించింది. ఈ నేపథ్యంలో మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లాలో ఉన్న ఐదు మండలాల్లో మూడు మండలాల ఎంపిడిఓ లు బదిలీ అయ్యారు.మేడ్చల్ జిల్లా నుంచి.. మేడ్చల్ ఎంపీడీఓ జ్యోన్నల పద్మావతీ,షామీర్పేట ఎంపీడీఓ వాణి గురుదాస్ లు రంగా రెడ్డి జిల్లాకు, ఘట్కేసర్ ఎంపీడీఓ వై. అరుణ రెడ్డి సంగా రెడ్డి జిల్లా కు బదిలీలు కాగా రంగారెడ్డి జిల్లా నుంచి ఇద్దరు ఎంపిడివోలు జి.వసంత లక్ష్మి,ఆర్.మమతా భాయి, యాదాద్రి జిల్లా నుంచి ఒక్కరు లెంకల గీతా రెడ్డిలు మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లాకు బదిలీపై వచ్చారు.

# నీలం మధు ముదిరాజ్ని కలిసిన ఎదులాబాద్ ముదిరాజ్ సంఘం నాయకులు



ఘట్కేసర్, మేజర్ న్యూస్(ఫిబ్రవరి, 11):ముదిరాజుల ఆత్మీయ బంధువు పటాన్ చెరుకంటెస్టెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ని తన నివాసంలో ఎదులాబాద్ ముదిరాజ్ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండల్ ఎదులాబాద్ గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం నాయకులు ఆదివారం ఉదయం నీలం మధు ముదిరాజ్ని కలిసి గ్రామంలో నిర్మిస్తున్న ముదిరాజుల కుల దేవత శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి సహకారం అందించాలని విన్నవించారు. సానుకూలంగా స్పందించిన మధు త్వరలో మీ గ్రామానికి వచ్చి ఆలయాన్ని సందర్శించి అమ్మవారి ఆలయ నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తానని అన్నారు. ముదిరాజులకు ఎలాంటి కష్టం వచ్చినా, ఇబ్బంది కలిగినా ముదిరాజుల అభ్యున్నతికి తన వంతు కృషి చేస్తానని, ఎల్లవేళలా ముందుంటానని ఈ మేరకు నీలం మధు అన్నారు.ఆయనను కలిసినవారిలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు చిర్ర బాలరత్నం ముదిరాజ్,ఆలయ కమిటి వైస్ చైర్మన్ జవజిలింగం, ఆలయ ప్రధాన కార్యదర్శి పూల శ్రీనాథ్,సంఘం మాజీ అధ్యక్షుడు గూడెపు నర్సింగ్ రావ్,ట్రెజరర్ చిరంజీవి,ఆలయ డైరెక్టర్లు జవాజి యుగేందర్, చిర్ర భాస్కర్,ఆరుట్ల బాలరాజులు ఉన్నారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగించుకోవాలి

## : ఇంద్రానగర్ కాలనీ సెక్షన్ కాలనీ మాజీ అధ్యక్షులు లక్షణ్



సమాచారం స్వీకరిస్తున్న దృశ్యం

గండిపేట్, మేజర్న్యూస్ (ఫిబ్రవరి 11) : అర్హులైన ప్రతి ఒక్కరికీ తెలంగాణ ప్రభుత్వం అన్ని పథకాలను వర్తింపజేయడం జరుగుతుందని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ ఇంద్రానగర్ కాలనీ సెక్షన్ కాలనీ మాజీ అధ్యక్షులు లక్షణ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీల పథకంలో భాగంగా పేదలకు ఉచిత కరెంట్ అమల్లోకి తేనున్న నేపథ్యంలో అర్హులకు ఈ పథకం అందించడం జరుగుతుందని వివరించారు. ఆయన మాట్లాడుతూ.. విద్యుత్ శాఖ అధికారులు ప్రతి ఇంటికి తిరిగి ఉచిత కరెంట్ అందేలా లబ్ధిదారుల సమాచారాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ.. ఉచిత కరెంట్ పథకం అందాలంటే ప్రతి ఒక్కరూ తమ రేషన్ కార్డు, ఆధార్ కార్డు రెండు వందల యూనిట్ల లోపు వినియోగించే కరెంట్ మీటర్ నెంబర్ను విద్యుత్ అధికారులకు అందజేయాలని కోరారు. ఇంద్రనగర్ వీకర్సెక్షన్ కాలనీలో సుమారుగా 346 నివాసాలు ఉన్నాయని వారందరూ, ఉచిత కరెంట్ పథకానికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ లైన్మెన్ అర్జున్, లైన్ ఇన్స్పెక్టర్ వెంకట్, కాలనీవాసులు శ్రీనివాస్, శ్రీనివాస్గౌడ్, రామారావు, శివకుమార్, లక్ష్మణ్, కృష్ణారెడ్డి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య

సోమవారం
12 ఫిబ్రవరి 2024



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంలో భాగంగా గృహజ్యోతి పథకం ద్వారా విద్యుత్ పై 200 యూనిట్ల విద్యుత్ ఉచిత విద్యుత్ ప్రకటించడం జరిగింది. కావున ఈ యొక్క పథకం అమలు కావడానికి ప్రతి ఒక్క వినియోగదారులు వారి యొక్క ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ప్రజాపాలన నెంబరు, విద్యుత్ మీటర్ సర్వీస్ నెంబర్ లను విద్యుత్ సిబ్బంది ఇవ్వాలని, నేడు షాబాద్ మండలంలోని హైతాబాద్ గ్రామంలో షాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కావలి చంద్రశేఖర్ మరియు షాబాద్ మండల విద్యుత్ ఏఈ నరేందర్ నాయకులు వినియోగ వినియోగదారులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో జూనియర్ లైన్మెన్ కావలి నరసింహులు, హైతాబాద్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అత్తిలి శ్రీనివాస్ రెడ్డి, నర్సింలు, రవి, గడ్డ వెంకట్రెడ్డి ,గోపాల్, రామకృష్ణ ,శంకర్ ,బిక్షపతి మరియు విద్యుత్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 11) :

## యాచారంలో వాసవి కన్యక పరమేశ్వరి ఘనంగా ఆత్మార్పణ దినోత్సవం

### ఆర్యవైశ్య సంఘం మండల ప్రధాన కార్యదర్శి విషంశెట్టి సంతోష్ గుప్తా



యాచారం మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి11 ): యాచారం మండల కేంద్రము లో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో వాసవి కన్యక పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అమ్మవారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆదివారం అనంతరం ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘం కుల దేవతగా అమ్మవారిని స్మరించుకున్నారు. గోదావరి నడిబొడ్డున బ్రహ్మ కుండ. పవిత్ర స్థలములో వాసవి కన్యక పరమేశ్వరుని అగ్నిగుండంలో ప్రవేశించి ఆమె భౌతిక నివాసాన్ని విడిచి పెట్టింది.భూమిని విడిచి వెళ్లి ముందు తాను ఆదిపరశక్తి దేవి అవతారమని మహిళల గౌరవాన్ని. ధర్మాన్ని కాపాడేందుకు వాసవి మాత అవతారంలో వచ్చి వెలసింది అని వారి పూర్తి నమ్మకం. అందుకని ఆర్యవైశ్యులందరూ కులదేవతగా ఇప్పటికి కొలుస్తున్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ మండల అధ్యక్షుడు ప్రొద్దుటూరు సురేందర్ గుప్తా. శివ శంకర్ గుప్తా. వెంకటరత్నం గుప్తా. మురలీకృష్ణ గుప్తా. నరేష్ గుప్తా. ప్రవీణ్ కుమార్ గుప్త. నరేష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## బోన్ మారో వ్యాధితో బాధపడుతున్న చిన్నారికి అండగా నిలిచిన జనసేన నాయకుడు మనీష్‌గౌడ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 11) : బోన్ మారో వ్యాధితో బాధపడుతున్న చిన్నారికి తమ వంతు సహకారం అందించి జనసేన నాయకుడు మనీష్‌గౌడ్ ఉదారాన్ని చాటాకున్నారు. బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్‌తో ఇబ్బంది పడుతున్న చిన్నారిని తమ వంతుగా చేయూతనిచ్చి ఆదుకున్నారు. ఈ సందర్భంగా మనీష్‌గౌడ్ మాట్లాడుతూ.. జనసేన పార్టీ తరపున కష్టాల్లో ఉన్న వారికి తమ వంతుగా ఆదుకుంటామని తెలిపారు. చిన్నారి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

# గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఫిబ్రవరి 11): గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి అన్నారు. ఆదివారం కందుకూరు మండలం గూడూరు గేట్ సమీపంలో స్మార్ట్ ఆసుపత్రిని ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... అత్యాధుని పరికకాలతో నాణ్యమైన అందించే విధంగా కృషి చేయాలి. కార్యక్రమంలో డాక్టర్ శేఖర్‌రెడ్డి, నాయకులు మార్కెట్ కమిటీ చైర్మన్ సురసాని సురేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ చంద్రశేఖర్, మాజీ ఏఎంసీ చైర్మన్ సురసాని వరలక్ష్మి, ఎంపీటీసీలు రాజశేఖర్‌రెడ్డి, ఇందిరదేవేందర్, రాములు, మాజీ సర్పంచ్ కాకి ఇందిరమ్మదశరథ, నాయకులు లక్ష్మీనర్సింహారెడ్డి, జయేందర్ ముదిరాజ్, దానంద్ గౌడ్, ఆనంద్, మండల కృష్ణ, వెంకటయ్య, సామయ్య, కార్తిక్, దీక్షిత్‌రెడ్డి, రాంచందర్, అశోక్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కరాటే కుంగ్ ఫూ పోటీలను ప్రారంభించిన.. అందెల శ్రీరాములు యాదవ్





బాలాపూర్ మేజర్ న్యూస్(ఫిబ్రవరి 11); ఎన్.డి.ఎఫ్.యం.ఎ. ఏ. ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మూడవ ఇంటర్నేషనల్ కరాటే కుంగ్ ఫూ ఛాంపియన్షిప్ 2024 ను ఆదివారం నాడు సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించడం జరిగింది. ఈ పోటీలకు ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కరాటే, కుంగుపు పోటీలలో పాల్గొన్న వారి అందరిని అభినందించారు. కరాటే మరియు కుంగ్ పు లను తల్లిదండ్రులు వారి యొక్క పిల్లలకు శిక్షణ ఇప్పించాలని దీని ద్వారా పిల్లలు శారీరకంగా మానసికంగా దృఢంగా ఉంటారని వారు తెలిపారు. అదేవిధంగా బాలికలు కూడా పాల్గొనదగ్గ విషయం అని అన్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో అమ్మాయిలకు సెల్ఫ్ డిఫెన్స్ అనేవి చాలా ముఖ్యమని అన్నారు. అనంతరం ఎన్ డి ఎఫ్ ఎం ఏ ఏ సంస్థ వ్యవస్థపకులు అధ్యక్షులు టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్ పి వి శ్రీరాములు వారి యొక్క సభ్యులతో కలిసి అందెల శ్రీరాములు వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ డి ఎఫ్ ఎం ఏ ఏ సంస్థ నిర్వాహకులతో పాటు సభ్యులు బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి ప్రధాతకు అపూర్వ సన్మానం



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఫిబ్రవరి 11): ప్రజా సేవలో ఉంటూ అభివృద్ధికి కృషి చేయకుని ప్రజలు ఎల్లప్పుడు గుర్తించుకుంటారు. కందుకూరు మండలం కొత్తగూడ గ్రామ సర్పంచ్‌గా గత ఐదు సంవత్సరాలు సేవలు అందించిన ప్రజల మన్ననలు పొందిన సాధ మల్లారెడ్డిని ఆదివారం బీజేపీ ఓబీసీ మండల నాయకులు తాళ్ళ బాలేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో గ్రామ నాయకులు అపూర్వ సన్మానం చేశారు. ఈసందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ... ప్రజాసేవ చేసేవారికి విశ్రాంతి, విరమణ ఉండదని, పదవిలో లేకపోయిన గ్రామ అభివృద్ధికి తన శాయశక్తులా కృషి చేస్తానని తెలిపారు. గ్రామ అభివృద్ధిలో భాగస్వామ్యం కావడం అదృష్టంగా భావిస్తున్నానని మల్లారెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ బొక్క సత్యనారాయణరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి,హనుమంత్‌రెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, కృష్ణ గౌడ్, శేఖర్‌రెడ్డి, బండారి కృష్ణ, అరవింద్ రెడ్డి, సుఖేందర్‌రెడ్డి, వినోద్ గౌడ్, వెంకటేష్ గౌడ్, శ్రీపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# దెబ్బడగూడ ప్రిమియర్ లీగ్ ప్రారంభం



కందుకూరు, మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 11): మండలంలోని దెబ్బడగూడలో క్రికెట్ లీగ్‌ను సీజన్ 1 ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సీఐ మక్బుల్ జానీ, మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇంచార్జీ ఎల్మటి దేవేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ జిట్ట రాజేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ఏనుగు శ్రావణిలు పాల్గొని ప్రారంభించారు. ముఖ్యఅతిథులుగా మాట్లాడుతూ... క్రీడలలో గెలుపు ఓటములు సమానంగా స్వీకరించాలని, ప్రతి ఒక్కరు క్రీడా స్ఫూర్తిని పొందాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు కొలను విఘ్నేశ్వర్‌రెడ్డి, నాయకులు బండ నర్సింహ, రమావత్ జైపాల్ నాయక్, రఘు గుప్తా, జాన్, శ్రీకాంత్, జంగయ్య, శ్రవణ్, కిరణ్, అరుణ్, మనోహర్ గుప్తా, క్రీడాకారులు పాల్గొన్నారు.



# హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ సీఐ జి నాగరాజు బాధ్యతల స్వీకరణ

యాచారం మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 11): యాచారం మండలంలోని మేడిపల్లిలో హైదరాబాద్ గ్రీన్ ఫార్మసిటీ సీఐ జి నాగరాజు ఆదివారం నాడు బాధ్యతలు స్వీకరించాడు. స్పెషల్ బ్రాంచ్ నుండి బదిలీలో వచ్చారు. ఇక్కడ పనిచేసిన సీఐ.ఎల్ రామాంజనేయులు స్పెషల్ బ్రాంచ్ కు బదిలీ అయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శాంతి భద్రత పరిరక్షణ విషయంలో ఫార్మసిటీ ప్రజలందరూ సహకరించాలని కోరారు. బెల్ట్ షావులపై. అసాంఘిక కార్యకలాపాలపై సహించేది లేదని అన్నారు. ప్రజలకు శాంతిభద్రల విషయంలో 24 గంటలు అందుబాటులో ఉంటానని తెలిపారు. మేడిపల్లి పోలీస్ స్టేషన్ లో ఎస్సై ప్రసాద్ తో పాటు సిబ్బంది స్వాగతం పలికారు.

# లేబర్ కార్డు ద్వారా అనేక ఉపయోగాలు

## ● జన్ సాహస్ మండల కోఆర్డినేటర్ రవీందర్



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న హెల్త్ క్యాంపు సిబ్బంది.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 11):లేబర్ కార్డు ద్వారా అనేక ఉపయోగాలు చేకూరుతాయని భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులు లేబర్ కార్డులను వాటి ద్వారా వచ్చే ఇన్సూరెన్స్, వైద్య పరీక్షలు వంటి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మండల కోఆర్డినేటర్ రవీందర్ అన్నారు. ఆదివారం కుల్కచర్ల మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద జన్ సాహస్ స్వచ్ఛంద సంస్థ మరియు సిఎస్ సి లేబర్ డిపార్ట్మెంట్ సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం భవన నిర్మాణ కార్మికులకు లేబర్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జన్ సాహస్ మండల కో ఆర్డినేటర్ రవీందర్ మాట్లడుతూ... ఈ శిబిరం ద్వారా లేబర్ కార్డు ఉన్న ప్రతి కార్మికుడికీ రక్త పరీక్ష, షుగర్ పరీక్ష, మూత్ర పరీక్ష వీటితో మొత్తం 50 రకాల ఆరోగ్య పరీక్షలు చేస్తారని పరీక్షలు చేసుకునేందుకు లేబర్ కార్డు తప్పనిసరిగా ఉండాలని సూచించారు. లేబర్ కార్డు పొందడంతో కార్మికులకు లేబర్ ఇన్సూరెన్స్ వర్తిస్తుందని ఇన్సూరెన్స్ తో పాటు కుటుంబంలో ఇద్దరు ఆడ కూతుళ్లకు పెండ్లిలకు ఒక్కొక్కరికి రూ. 30వేల చొప్పున ఇద్దరూ కూతుళ్లకు రెండు డెలివరీలకు ఒక్క డెలివరీకి రూ.30 వేల చొప్పున ఆర్థికసాయం వస్తుందన్నారు. అలాగే లేబర్ ఉన్న వ్యక్తి ప్రమాదవశాత్తు మరణిస్తే 6.30 లక్షలు, సహజ మరణానికి 1.30 లక్షలు , ప్రమాదం లో అంగవైకల్యం చెందితే 5 లక్షల వరకూ లేబర్ డిపార్ట్మెంట్ నుండి ఆర్థిక సహాయం అందుతుందని అన్నారు. గ్రామంలో ఉచిత వైద్య పరీక్షల శిబిరాన్ని ఏర్పాటు చేసినందుకు జన్ సహస్ సంస్థను అభినందించారు. కార్యక్రమంలో రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూర్ వెంకటేష్, హెల్త్ క్యాంప్ క్యాంపు కో ఆర్డినేటర్ విష్ణు వర్ధన్, సిబ్బంది వెంకటేష్, శిరీష, నరేందర్ నరేష్, జయసుధ, అనిల్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.



# బీటీ రోడ్లు నిర్మాణానికి నిధులు మంజూరు

## ● దౌల్తాబాద్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకట్రావు



దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 11): దౌల్తాబాద్ మండల పరిధిలో వివిధ గ్రామాలకు నూతనంగా బీటీ రోడ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం భారీగా నిధులు మంజూరు చేయడం జరిగిందని దౌల్తాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకట్రావు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దౌల్తాబాద్ మండల పరిధిలో బీటీ రోడ్లు లేని గ్రామాలకు ప్రభుత్వం నూతనంగా బిటి రోడ్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. బీటీ రోడ్ల నిర్మాణం కోసం దౌల్తాబాద్ మండల నికి 46 కోట్లు మంజూరు కావడం జరిగిందని త్వరలో పనులకు సంబంధించిన అనుమతులు వచ్చిన వెంటనే పనులు ప్రారంభించడం జరుగుతుంది అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా బీటీ రోడ్ల కోసం ఎదురుచూస్తున్న ప్రజల కోరిక నెరవేరనుందని రోడ్ల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. రోడ్ల నిర్మాణంతో గ్రామాల నుండి రవాణా సౌకర్యం మెరుగుపడి అత్యవసర సమయంలో ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులు తొలిగిపోతాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్రావు మాజీ వైస్ ఎంపిపి బోడి వెంకట్ రెడ్డి ఎంపిటిసి మంజుల దస్తప్ప కాంగ్రెస్ నాయకులు వీరన్న వెంకటప్ప తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీలను విస్మరించిన బడ్జెట్..!

## ● కాంగ్రెస్ ప్రభుత్వం మైనారిటీ ప్రజలపై సవతితల్లి ప్రేమ
## ● దోమ మండల కో అప్షన్ సభ్యులు ఖాజాపాషా



దోమ, మేజర్న్యూస్ (ఫిబ్రవరి 11): రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి శనివారం ప్రవేశపెట్టిన ఓటాన్ బడ్జెట్లో మైనారిటీ లకు కేవలం రూ.2262 కోట్లను కేటాయించి రాష్ట్రంలోని మైనారిటీలకు నిరాశకు గురి చేశారని దోమ మండల కో అప్షన్ సభ్యులు ఖాజాపాషా ఆదివారం ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీల కన్న మైనారిటీలు నేటి సమాజంలో దీనస్థితిలో ఉన్నారని,పలు కమిటీలు నివేదికల్లో పేర్కొనప్పటికి, అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బడ్జెట్లో అందుకు భిన్నంగా కేటాయింపులు చేశారని తెలిపారు. ఎస్సీ గురుకుల భవనాలకు రూ.1000 కోట్లు, ఎస్టీ గురుకుల భవనాలకు రూ.250 కోట్లు, బీసీ గురుకుల సొంత భవనాల నిర్మాణాలకు రూ.1546 కోట్ల రూపాయలు కేటాయించగా మైనారిటీ గురుకుల భవనాల నిర్మాణాలకు నిధులు కేటాయించకపోవడం శోచనీయ మన్నారు. ప్రభుత్వం మైనారిటీ ప్రజలపై సవతి తల్లి ప్రేమ చూపిస్తోందని మండిపడ్డారు. రాష్ట్రంలో మైనారిటీ మంత్రిని నియమించని కారణంగా బడ్జెట్ రూపకల్పనలో మైనారిటీలకు తీవ్ర అన్యాయం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి మైనార్టీలకు బడ్జెట్లో జరిగిన అన్యాయం పట్ల పునరాలోచన చేయాలని కోరారు.

# పరిగి ఎస్ఐగా ఎం.సంతోష్ కుమార్

## ● మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తా
## ● నూతన ఎస్ఐ ఎం.సంతోష్ కుమార్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి11): వికారాబాద్ జిల్లా పరిగి ఎస్ఐగా ఎం.సంతోష్ కుమార్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు.ఇది వరకు ఇక్కడ పని చేసిన జి.వి.సత్యనారాయణ వికారాబాద్ వీఆర్కు బదిలీ కాగా ఆయన స్థానంలో ధారూర్ ఎస్ఐగా పనిచేసిన సంతోష్ కుమార్ను పరిగి ఎస్ఐగా నియమించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎస్ఐ సంతోష్ కుమార్ పరిగి ఎమ్మెల్యే టి.రాంమ్మోహన్ రెడ్డి,డీఎస్పీ కరుణాసాగర్ రెడ్డిలను మార్యదపూర్వకంగా కలిసి బోకేలు అందజేశారు.ఈ సందర్బంగా ఎస్ఐ ఎం.సంతోష్ కుమార్ మాట్లాడుతూ.....మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు.అందుకోసం మండలంలోని ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు,ప్రజలు తనకు సహకరించాలన్నారు.

# అహింస, దైవానుగ్రహం స్వరూపిణి వాసవీ కన్యకా పరమేశ్వరి

## ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు కటకం శివకుమార్‌గుప్త



కొడంగల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 11): అహింస, దైవానుగ్రహం యొక్క స్వరూపిణి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత అని ఆర్యవైశ్య సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు కటకం శివకుమార్‌గుప్త అన్నారు. ఆదివారం ఆమె ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా స్థానిక నగరేశ్వరస్వామి ఆలయంలో ఆర్యవైశ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు విశ్వనాథ శాస్త్రీ ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకం, వాసవీ మాత చిత్రపటానికి కుంకుమ అర్చన తదితర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి కథ అహింస, సమగ్రత, స్వయం త్యాగం యొక్క విలువలను ప్రతిబింభిస్తుందన్నారు. అహింస యొక్క స్వరూపిణిగా వాసవీ కన్యకా పరమేశ్వరి తన దైవిక దయ, ఆధ్యాత్మిక మార్గదర్శకత్వానికి చిహ్నాంగా పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు ఆకుల ప్రవీణ్‌కుమార్, మహిళా సంఘం అధ్యక్షురాలు కటకం స్వప్న, వాసవీ క్లబ్ అధ్యక్షుడు కటకం రాఘవేందర్, సెక్రటరీ నందారం రాము, ట్రెజరర్ మెతుకు సాయికిషోర్, కొత్త ఎల్లయ్య, పూరి శేఖర్, చిదిరి వీరేశ్, కటకం ఆంజనేయులు, డాక్టర్ పట్నం మనోజ్‌కుమార్, కటకం సవిత, మమత తదితరులు పాల్గొన్నారు.

# గ్రామంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు

## ఎంపీఓ, ప్రత్యేక పాలన అధికారి కరీం



పనులు పరిశీలిస్తున్న ఎంపీవో కరీం.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 11):గ్రామంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని ఎంపీఓ, ప్రత్యేక పాలన అధికారి కరీం అన్నారు. ఆదివారం కుల్కచర్ల మండల పరిధిలోని ముజాహిద్ పూర్ గ్రామంలో పారిశుధ్యం, రోడ్లకు ఇరువైపులో ఉన్న పిచ్చి మొక్కలను, పైప్ లీకేజ్ పనులను దగ్గర నుండి పరిశీలించి పనులు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ముజాహిద్ పుర్ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసినందుకు కృషి చేస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంతోష్ కుమార్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్యకు తరలిన బిజెపి శ్రేణులు..



అయోధ్యకు బయలుదేరి వెళుతున్న బిజెపి నాయకులు.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 11):అయోధ్య భవ్య రామ మందిరంలోని బాల రాముని దర్శనానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు గుడాల వెంకటేష్ ఆధ్వర్యంలో బిజెపి నేతలు, బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్దసంఖ్యలో అయోధ్యకు బయలుదేరారు. ఈ సందర్భంగా ప్రహ్లాద్ రావు మాట్లాడుతూ... హిందువుల చిరకాల స్వప్నం అయోధ్య రామ మందిరం అన్నారు. దశాబ్దాల పోరాట ఫలితంగా అయోధ్యలో శ్రీరాముడు కొలువుదీరడం సంతోషకరమన్నారు. బీజేపీ శ్రేణులు అయోధ్య రాముడి దర్శనానికి తరలివెళ్లడం ఆనందకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గాదె మహిపాల్ ముదిరాజ్, బిజెపి నాయకులు బిచ్చయ్య, భీమయ్య, రాజు,కొండ అంజి, రామకృష్ణ, నరేష్, రాంరెడ్డి, రాఘవేంద్ర చారి, తదితరులు పాల్గొన్నారు.



# ఆత్మరక్షణకు కరాటే దోహదం

## యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం.కృష్ణంరాజు



కొడంగల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 11): ఆత్మరక్షణకు కరాటే ఎంతో అవసరమని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, చేవేళ్ల పార్లమెంట్ ఇంచార్జ్ యం.కృష్ణంరాజు అన్నారు. ఆదివారం కొడంగల్ జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో నిర్వహించిన కరాటే బుడోకాన్ గ్రేడింగ్ పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సర్టిఫికేట్‌ల ప్రధానోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రస్తుత సమాజంలో విద్యార్థులకు కరాటే శిక్షణ ఎంతో అవసరమని, తల్లిదండ్రులు వారిని ప్రోత్సహించాలన్నారు. విద్యార్థులకు విద్యతో పాటు వ్యాయామం, ఆత్మరక్షణ క్రీడల్లో ప్రవేశం అవసరం ఉందన్నారు. కరాటే శిక్షణలో పొందిన సర్టిఫికేట్‌లతో విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాల న్నారు. కరాటే శిక్షణ నేర్చుకోవడంతో శరీరం ధృఢంగా తయారు అవుతుంద న్నారు. అనంతరం కరాటే పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సర్టిఫికేట్‌లు అందించారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్‌లు వెంకటయ్య, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

# నాగర్ కర్నూల్ ఎంపీ టికెట్ మల్లు రవి కేటాయించాలి



ఆమనగల్లు మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 11 )టిపిసిసి ఉపాధ్యక్షుడు మాజీ ఎంపీ, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ అధికార ప్రతినిధి డాక్టర్ మల్లు రవి కి నాగర్ కర్నూల్ పార్లమెంట్ స్థానం నుంచి ఎంపీ టికెట్ ను కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు.జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ వస్పుల జంగయ్య కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని కోరారు. ఆదివారం . ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నుంచి గతంలో రెండుసార్లు ఎంపీగా పోటీ చేసిన మల్లు రవికి 2024లో త్వరలో

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులువస్పుల జంగయ్య

జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో నాగర్ కర్నూల్ నుంచి టికెట్ కేటాయించి బరిలో నిలపా లని ఆయన కోరారు. ఈ ప్రాంతంలో గతంలో ఎంపీగా ఎన్నో సేవలు అందించిన మల్లురవిని పార్లమెంట్ ప్రజలు ఆదరించి అభిమానించి అక్కున చేర్చుకుంటారన్నారు. మల్లు రవి కాదని వేరే వ్యక్తులకు ఇస్తే ఇక్కడి ప్రజలు జీర్ణించుకోలేక పోతారన్నారు. ఈ ప్రాంతంలో గత 25 సంవత్సరాలుగా ప్రతి కార్యకర్తకు అండగా ఉంటూ ఏకష్టం వచ్చినా పిలిస్తే పలికే మల్లు రవికే తమ మద్దతు ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గమైన ఈ ప్రాంతం నుంచి ఆయనకు సుపరిచితుడు నమ్మినబంటుగా ఉన్న మల్లు రవికే టికెట్ కేటాయించాలని కోరారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా మల్లురవిని పోటీలో ఉంచితే ఆయనను అఖండ మెజార్టీతో గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని.జంగయ్య తెలిపారు.

## మణికొండ నుండి అయోధ్యకు రామభక్తులు



మణికొండ, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 11)ః చెవెళ్ల పార్లమెంట్ బిజెపి ఆద్వర్యంలో రామ భక్తులు అందరు కలిసి మణికొండ మున్సిపల్ నుండి సికింద్రాబాద్ స్టేషన్ నుండి అయోధ్యకు బయలుదేరడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మున్సిపల్ వైస్‌చైర్మన్ నరేందర్‌రెడ్డి జెండా ఉపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కోఅప్షన్ సభ్యులు సిద్దప్ప, మణికొండ మున్సిపల్ అధ్యక్షులు బీరప్ప, జిల్లా కార్యవర్గ సభ్యులు రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక చేయూత



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఫిబ్రవరి 11): అకాల మరణం పొందిన బాల్య స్నేహితుని కుటుంబానికి బాల్యమిత్రులు అండగా నిలిచారు. మండలంలోని కందుకూరు గ్రామానికి చెందిన పి. బాను చందర్ గత నెల 18 న మరణించారు. విషయం తెలుసుకున్న తనతో పాటు చదువుకున్న పదవ తరగతి ( 2008–09) బ్యాచ్ విద్యార్థులు బానుచందర్ కుటుంబాన్ని పరామర్శించి రూ.50 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మృతిని కుటుంబానికి అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు పిల్లలను ప్రొత్సహించాలి

- జాతీయ అథ్లెటిక్ క్రీడాకారి నందిని అగసర
- దేవేంద్ర విద్యాలయలో ఘనంగా క్రీడా వార్షికోత్సవం



మహేశ్వరం, మేజర్‌న్యూస్ ( ఫిబ్రవరి 11): తల్లిదండ్రులు మీ పిల్లల్లో ఉన్న ప్రతిభను విద్య,డాన్సింగ్, సింగింగ్, క్రీడా రంగాలలో ప్రోత్సాహం అందించాలని జాతీయ అథ్లెటిక్ క్రీడాకారిణి,ఆసియా కాంస్య పథాక విజేత కుమారి నందిని అగసర అన్నారు. తుక్కుగూడ మున్సిపాలిటిలో దేవేంద్ర విద్యాలయంలో క్రీడా వార్షికోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... విద్యార్తులను చిన్నప్పటినుండి ఆటలపై ఆసక్తి కలిగించే విధంగా కృషి చేయాలని అన్నారు. గెలుపు ఓటములు సమానంగా స్వీకరించాలని సూచించారు. ఏదైన సాధించాలంటే లక్ష్యం ఏర్పరుచుకోవాలని అన్నారు. పట్టుదల,కష్టపడే తత్వం ఉంటే అనుకున్నది సాధిస్తామని అన్నారు. విద్యార్థులో క్రమశిక్షణతో ప్రణాళిక బద్ధంగా అనుకున్నది సాధించవచ్చన్నారు. దేవేంద్ర విద్యాలయ డైరెక్టర్ విజేందర్‌గౌడ్ మాట్లాడుతూ...గట్టిపట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని అన్నారు. అగసర ఎంతో కష్టపడి అంతర్జాతీయ రాణించడానికి కారణం కష్టపడి తనలో ప్రతిభను చాటారన్నారు. దేవేంద్ర విద్యాలయ విద్యార్థులకు అన్ని



రంగాలలో ప్రతిభ కనభర్చాలన్నదే లక్ష్యమని అన్నారు. చైర్మన్ దేవేందర్ గౌడ్ కోరిక మేరకు వచ్చే విద్యాసంవత్సరాకి సీబీఎస్ సెలబస్ ప్రారంభిస్తున్న ఈసందర్భంగా తెలిపారు.విద్యార్థుల క్రీడా విన్యాసాలు చూపరులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కరస్పాండెంట్ టి.స్వేత, వినయేందర్ గౌడ్, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆటోలో తరలిస్తున్న ఆవు, మూడు లేగ దూడల పట్టివేత

ఆమనగల్లు, మేజర్ న్యూస్ ఫిబ్రవరి 11 : ఎలాంటి అనుమతులు లేకుండా మూగజీవాలను తరలిస్తున్న ట్రాలీ ఆటోను పట్టుకొని అందులో ఉన్న మూడు లేగ దూడలు ఆవును గోశాలకు తరలించినట్లు ఆమనగల్ ఎస్సై బలరాం నాయక్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. హైదరాబాదులోని సబ్జీ మండికి చెందిన అబ్దుల్ మతిన్ కల్వకుర్తి నుంచి ఓ ట్రాలీ ఆటోలో మూగజీవాలను ఎక్కించుకొని అక్రమంగా తరలిస్తుండగా పట్టుకున్నట్లు ఆయన వివరించారు. ఆమనగల్లు పట్టణంలో హైదరాబాద్ శ్రీశైలం జాతీయ రహదారిపై ఏ ఎస్ఐ యాదయ్య ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఆటోను పట్టుకున్నట్లు ఆయన వివరించారు. పశువైద్యాధికారి సర్టిఫికెట్ లేకుండా ట్రాలీ ఆటోలో మూడు లేక దూడలను ఆవులను కుక్కించి తీసుకెళ్తుండగా పట్టుబడినట్లు ఆయన వివరించారు. ఈ విషయమై ఆటో డ్రైవర్ రవి, అబ్దుల్ మతిన్ లపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.



## కాలనీ అభివృద్దే లక్ష్యంగా న్యూ సుభాష్ నగర్ కాలనీ నూతన సంక్షేమ సంఘం ఎన్నిక



తుర్కయంజాలు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 11): తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని కమ్మగూడ న్యూ సుభాష్ నగర్ కాలనీలో ఆదివారం నూతన సంక్షేమ సంఘం ఏకగ్రీవంగా ఎన్నికైంది.కాలనీ అధ్యక్షుడిగా కందాల జయేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా పి.కృాఎష్ణారెడ్డి, జి. వెంకటేశ్వర్లు, జనరల్ సెక్రటరీగా పి.వెంకన్న, కోశాధికారిగా ఎస్.రాఘవేందర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు జయేందర్ రెడ్డి మాట్లాడుతూ కాలనీ అభివృాఎద్ధి కోసం నూతన కార్యవర్గం కృాఎషి చేస్తుందన్నారు. సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, తాగునీరు సహా ఇతర మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా పనిచేస్తామన్నారు. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి ముఖ్య అనుచరుడిగా ఉన్నందున ఎక్కువ నిధులు తెచ్చే అవకాశాలు కూడా తనకు ఉన్నాయని జయేందర్ తెలిపారు. కాలనీ అసోసియేషన్ నూతన కమిటీ ప్రశాంత వాతావరణంలో పాత కమిటీ రద్దు చేసి, కొత్త కమిటీని ఏకగ్రీవంగా ఎన్నికోవడం ఆనందంగా ఉందన్నారు. తనను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పట్ల కాలనీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కమిటీ గౌరవ అధ్యక్షులు ఈ. లక్ష్మారెడ్డి, గౌరవ సలహాదారుడు సూర్య నారాయణ, ఇంచార్జులు డి. లక్ష్మారెడ్డి, ఆర్. సైదుల సమక్షంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది . ఈ కార్యక్రమంలో కమిటీ నూతన కార్యదర్శులు శ్రీపాల్ రెడ్డి, సతీష్ రెడ్డి, జగన్, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద మహిళలకు ఆర్థిక చేయూత



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఫిబ్రవరి 11): మండంలోని కొత్తగూడ గ్రామానికి చెందిన నిరుపేద మహిళల బండారి సుక్కమ్మ ఇంటి నిర్మాణానికి బీజేపీ గ్రామ శాఖ అధ్యక్షుడు తాళ్ళ నరేందర్ ముదిరాజ్ ఆర్థిక చేయూతను అందించారు. ఈసందర్భంగా నరేందర్ మాట్లాడుతూ....సేవ దృక్పథంలో సహాయం చేయడం సంతోషంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకుడు బానుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## 10 వ వార్డు అభివృద్ధికి కృషి చేస్తా : కౌన్సిలర్ రవి నాయక్



మహేశ్వరం, మేజర్‌న్యూస్ ( ఫిబ్రవరి 11): 10 వ వార్డును అన్ని రంగాలలో అభివృద్దే లక్ష్యం అని కౌన్సిలర్ బదావత్ రవినాయక్ అన్నారు. ఆదివారం తుక్కుగూడ మున్సిపాలిటీలోని 10 వార్డు హెచ్‌పి పెట్రోల్ బంక్ వెనుక రోడ్డులో రూ.10 లక్షలతో అండర్‌డ్రైనేజీ పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... తుక్కుగూడ ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చిన అందుబాటులో ఉంటానని రవినాయక్ తెలిపారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తాం

**● 13న చలో నల్గొండ బహిరంగ సభను జయప్రదం చేయాలి ● మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వంలో పని చేస్తూ బీఆర్ఎస్‌లోనే కొనసాగుతా ● కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి**

కొడంగల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 11): కొడంగల్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన రేవంత్‌రెడ్డి సీఎం కావడంతో అత్యధిక నిధుల మంజూర్‌తో కొడంగల్‌ను తెలంగాణ రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దాలని, అభివృద్ధికి సహకరిస్తామని మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ హాయంలో నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేయడం జరిగిందని, ప్రస్తుత ప్రభుత్వం గతంలో మంజూరైన పనులను కొనసాగిస్తూ కొత్తగా నిధులు మంజూర్ చేయాలన్నారు. కొడంగల్ ఎమ్మెల్యే సీఎంగా బాధ్యతలు చేపట్టడంతో నియోజకవర్గాన్ని అన్నీ విధాలుగా అభివృద్ధి చేస్తే పార్టీలకతీతంగా సహకరిస్తాం అన్నారు. తన సోదరుడు పట్నం మహేందర్‌రెడ్డి పార్టీ మారుతున్నట్లు వస్తున్న వార్తల నేపథ్యంలో అది వారి వ్యక్తిగతమని, తాను మాత్రం మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వంలో పని చేస్తానని, పార్టీని వీడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్


విలేకరులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను వంద రోజుల్లో అమలు చేయని పక్షంలో ప్రజల తరపున ఉద్యమిస్తామన్నారు. అనంతరం ఈ నెల 13న నల్గొండలో కృష్ణానది జలాల్లో తెలంగాణ హక్కుల పరిరక్షణ కోసం చేపట్టే బహిరంగ సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. బహిరంగ సభకు నియోజకవర్గంలోని రైతులు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో తరలి వచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్ మధుసూదన్‌యాదవ్, జడ్పీటీసీ కోట్ల మహిపాల్, బీఆర్ఎస్ నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, రమేశ్‌బాబు, డాక్టర్ నవాజ్, ఫయీం, మహేందర్‌రెడ్డి, పకీరప్ప తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఆర్బీఎల్ ఎండి శ్రీనివాస్ రెడ్డి


నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న ఆర్బీఎల్ ఎండి.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 11)ఃకుల్కచర్ల మండల పరిధిలోని పీరంపల్లి గ్రామానికి చెందిన గొల్ల రమేష్ సోదరిని కూతురు విజయ లక్ష్మి, శివకుమార్‌ల వివాహానికి హాజరై నూతన వధూవరూలను ఆర్బీఎల్ ఎండి శ్రీనివాస్ రెడ్డి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కనకం మొగులయ్య, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు రాంలాల్, స్థానిక ఎంపీటీసీ ఆనందం, నాయకులు బాల్ రెడ్డి, శ్రీనివాస్, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

# బీసీలపై ఎమ్మెల్సీ కవితకు కపట ప్రేమ

**● నేడు జరిగే ధర్నాని బహిష్కరిస్తాం...**
**● జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు రాజ్ కుమార్ కందుకూరి**

తాండూరు, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 11)ః 9 సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రాన్ని బిఆర్ఎస్ పార్టీ నాయకులు పరిపాలించారని అప్పుడు బీసీలు గుర్తుకు రానిది 9 సంవత్సరాల తర్వాత ఎమ్మెల్సీ కవితకు బీసీలపై ఇప్పుడు ప్రేమాభిమానాలు రావడం ఆశ్చర్యకరమని జాతీయ బీసీ కన్వీనర్ కందుకూరి రాజ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అప్పుడు అసెంబ్లీలో ప్రతిష్టించేందుకు గుర్తుకురాని పూలే విగ్రహం... ఇప్పుడు ఎందుకు గుర్తు చేస్తున్నట్లు అని ప్రశ్నించారు. రాష్ట్ర బడ్జెట్లో మీ ప్రభుత్వ హయాంలో బీసీల అభివృద్ధికి ప్రత్యేక బీసీ బడ్జెట్ ఎందుకు కేటాయించలేదని బీసీలు అంటే అప్పుడు చులకన చేసిన టిఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పుడు బీసీల పైన కపట ప్రేమ చూపిస్తున్నారని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కూడా టిఆర్ఎస్ వాగ్దానాలను ప్రజలు నమ్మే స్థితిలో లేని కారణంగా బీసీల వైపు మగ్గుచూపుతున్నారని ఎవరు కూడా ఇలాంటి ఉచిత సలహాలు సూచనలు చేసే



వారి పక్షాన నిలబడాలనుకోవడం లేదని తెలిపారు. రాజ్యాంగం కల్పించిన ప్రజాస్వామ్య హక్కులలో సామాజిక వర్గాల గలాన్ని వినిపించే ధర్నా చౌక్ ను సైతం ఆనాడు బారి గేట్లను ఏర్పాటు చేసి ప్రజల హక్కులకు భంగం కలిగించింది ప్రజలకు తెలుసని గుర్తు చేశారు. తెలంగాణలో సమస్యలు తెలుపుకునేందుకు ధర్నా చౌక్ ను లేకుండా చేయడమే కాక ధర్నా చౌక్‌ని ఎత్తివేయడం జరిగిందన్నారు. అదే ధర్నా చౌక్ లో 12వ తేదీన కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో బీసీల ధర్నా చేయడం విడ్డూరకరం అని, బీసీలకు చట్టసభలో రాజాధికారం కొరకు జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య నేతృత్వంలో మా పోరాటాన్ని మేము చేస్తామని బీసీలకు అన్యాయం జరుగుతే సహించేది లేదని బీసీలకు అన్యాయం చేసే వారిని ఎవరిని కూడా రాజకీయాల్లో కూడా మా సపోర్టు ఇవ్వబోమని నేడు జరిగే ధర్నాని బహిష్కరిస్తున్నామనితెలిపారు.

# పరిగి సీఐగా ఎన్.శ్రీనివాస్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి11)ః వికారాబాద్ జిల్లా పరిగి సర్కిల్ ఇన్స్‌ఫెక్టర్(సీఐ)గా ఎన్.శ్రీనివాస్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు.ఇది వరకు ఇక్కడ పని చేసిన ఎం.వెంకటా రామయ్య హైదరాబాద్‌కు బదిలీ కాగా ఆయన స్థానంలో గద్వాల సీఐగా పనిచేస్తున్న ఎన్.శ్రీనివాస్‌ను పరిగి సీఐగా నియమించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం సీఐ శ్రీనివాస్ పరిగి ఎమ్మెల్యే టి.రాంమ్మోహన్ రెడ్డిని మార్యదపూర్వకంగా కలిసి బోకే అందజేశారు.

# రెండు బైకులు ఢీకొని వ్యక్తి మృతి


మృతుడు బాలకృష్ణ ఫైల్ ఫోటో.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 11)ఃఎదురెదురుగా వస్తున్న రెండు బైక్ లు ఢీకొని ఒకరు మృతి చెందిన సంఘటన ఆదివారం కుల్కచర్ల మండల పోలీస్ స్టేషన్ లో చోటు చేసుకుంది. ఎస్ఐ శ్రీశైలం తెలిపిన వివరాల ప్రకారం.. బండవెల్కిచర్ల గ్రామానికి చెందిన పేర్కంపల్లి బాలకృష్ణ, కుల్కచర్ల నుంచి బండవేల్కిచర్ల స్వగ్రామానికి వెళ్తున్న క్రమంలో బండవెల్కిచర్ల నుండి వస్తున్న మరో వాహనం పాంబండ దేవాలయంలో సమీపంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయి. ఈ ఘటనలో ఇరువురికి తీవ్రగాయాలు అయ్యాయి. క్షతగాత్రులను 108 వాహనంలో మహబూబ్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తున్న క్రమంలో మార్గమధ్యంలోనే బాలకృష్ణ మృతి చెందారు. మృత్తిని భార్య పేర్కంపల్లి నందిని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# పెండింగ్ చలాన్‌లను వెంటనే క్లియర్ చేసుకోవాలి

**● తాండూరు టౌన్ సిఐ సంతోష్ కుమార్ వెల్లడి**

తాండూరు మేజర్ న్యూస్ (పిబ్రవరి 11)ః పెండింగ్ చలాన్‌లు ఉన్న వాహన దారులు వెంటనే క్లియర్ చేసుకోవాలని తాండూరు టౌన్ సిఐ సంతోష్ కుమార్ పేర్కొన్నారు. పెండింగ్ చలన్స్ చెల్లించుకునేందుకు ప్రభుత్వం ఈ నెల 15వ తేదీ వరకు గడువు ఇచ్చిందని ఆయన అన్నారు. తాండూరు పట్టణంలోనీ పోలీస్ స్టేషన్ దగ్గర ఆదివారం నాడు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ కోటి రెడ్డి ఆదేశాల మేరకు ఈ స్పెషల్ డ్రైవ్ నిర్వహించినట్లు చెప్పారు. ప్రధాన చౌరస్తాలో ఉంటూ తరచుగా తనిఖీలు చేపట్టి పెండింగ్ ఛాలన్స్ వసూళ్లు చేస్తున్నట్లు సిఐ సంతోష్ కుమార్ పేర్కొన్నారు. వాహనదారుల మేలు కోరి ప్రభుత్వం వివిధ రకాల వాహనాలపై రాయితీలు ఇస్తుంది అని ఆయన చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తాండూరు టౌన్ సిఐ సంతోష్ కుమార్ పేర్కొన్నారు.


స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్న దృశ్యం

# వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి


నూతన వధువరులను ఆశీర్వదిస్తున్న దృశ్యం.

దోమ, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 11)ః దోమ మండల పరిధిలోని ఐనపూర్ గ్రామంలోనీ మేకల రాఘవేందర్, లక్ష్మి నూతన దంపతుల వివాహ వేడుకల్లో పరిగి మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి, దోమ జడ్పీటీసీ నాగిరెడ్డి పాల్గొని నూతన వధువవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆంజనేయులు, రుక్మయ్య,పెంటయ్య, బుగ్గయ్య, అంజిలయ్య, మున్వర్, బాలయ్య, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

# నూతన గృహప్రవేశ ప్రవేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి



దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 11)ః మండల కేంద్రంలో ని సింగల్ విండో డైరెక్టర్ నరసింహులు నూతన గృహప్రవేశం లో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ పటేల్ విజయ్ కుమార్ జడ్పిటిసి కోట్ల మహిపాల్ వైస్ ఎంపీపీ మహిపాల్ రెడ్డి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మోహన్ రెడ్డి బిఆర్ఎస్ అధికార ప్రతినిధి సంతోష్ మాజీ సర్పంచ్ శిరీష రమేష్ మాజీ జెడ్పిటిసి వెంకటమ్మ పకీరప్ప భీములు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధువరులను ఆశీర్వదించిన శ్రీశ్రీ కిషన్ మహారాజ్



దోమ, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 11)ః దోమ మండల పరిధిలోని గంజిపల్లి తాండాలో శ్రీ చందు సుశీల పుత్రిక ఊర్మిళ, వరుడు వెంకటేష్ పెళ్లి వేడుకలకు వెళ్లిన పాలు గోన్నాసేవాలాల్ సేన జిల్లా ధర్మ జాగరణ అధ్యక్షులు శ్రీశ్రీ కిషన్ మహారాజ్, హర్చంద్, దామ్లు నాయక్,తార్య నాయక్, శివ తుల్చా, రమేష్, సంతోష్, తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా సెవాలాల్ సేన తరుపున వారికి శుభాకాంక్షలు తెలిపారు.

# కొత్తగడి బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించిన అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్

## విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులపై ఆరా...



విద్యార్థులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్.

వికారాబాద్,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి11)ఃవికారాబాద్ పట్టణంలోని కొత్తగడి బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో 300 మంది విద్యార్థులు జాండీస్ సోకి అస్వస్థతకు గురైనట్టు తెలిసిన వెంటనే గత మూడు రోజులుగా వైద్యశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించి మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ తెలిపారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆదివారం ఆయన కొత్తగాడి గురుకుల పాఠశాలను సందర్శించి విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను పాఠశాల ప్రిన్సిపల్ అపర్ణ, విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... విద్యార్థుల ఆరోగ్యం పట్ల ఎవ్వరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వారికి అవసరమైన టెస్టులు, వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. జాండీస్ కారణంగా కొంతమంది విద్యార్థులు అస్వస్థకు గురైనట్లు తెలుపుతూ, చాలా మంది విద్యార్థులు ఆరోగ్యం మెరుగుపడిందని అందులో 61 మంది చికిత్సల అనంతరం వారు తమ ఇండ్లకు వెళ్లినట్లు తెలిపారు. మరో 12 మంది విద్యార్థులు కడుపు సమస్యలు ఉన్న వారికి వైద్య శాఖ ఆధ్వర్యంలో మెరుగైన వైద్య చికిత్సలు అందించడం జరుగుతుం దన్నారు. మిగతా విద్యార్థులు అందరూ కోలుకున్నట్లు తెలియజేశారు. పాఠశాలలో స్వచ్ఛమైన త్రాగునీరు, మరుగుదొడ్లు, పరిసరాల పరిశుభ్రత పట్ల మున్సిపల్ వైద్యశాఖల ఆధ్వర్యంలో తక్షణ చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం అందరూ విద్యార్థుల ఆరోగ్యం నిలకడగా ఉందని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ అపర్ణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని వైద్య బృందాన్ని అడిగి తెలుసుకుంటున్న అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్.

# పార్టీ బలోపేతంపై కృషి

## కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్ ఎంపిక



యాచారం మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 11 : కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా వరికుప్పల సుధాకర్ ను ఎంపిక చేశారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చల్ల నరసింహారెడ్డి ప్రకటించారు. ఆదివారం అనంతరం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగాడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ యాచారం పాట శ్రేణులతో పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తను గుర్తింపు ఉంటుందని తెలియజేశారు. పదవులు ప్రతి ఒక్కరికి వస్తాయని హామీ ఇచ్చారు. నిత్యం ప్రజలలో ప్రజా సమస్యల పైన కష్టపడి పని చేయాలని కార్యకర్తలకు సూచించారు. వరికుప్పల సుధాకర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే సహకారంతో గతంలో యాచారం మండల ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన అనుభవం ఉందని అన్నారు. పార్టీ క్రమశిక్షణకు. పార్టీ కార్యక్రమాల కు. పార్టీ చెప్పిన సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్నానని తెలిపారు. నాపై నమ్మకం ఉంచి జిల్లా అధికార ప్రతినిధి ఎంపిక చేసిన ఎమ్మెల్యే క కృాఎతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మస్క నరసింహ. వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి. మాజీ ఎంపీపీ జ్యోతి శ్రీనివాస్ నాయక్. కక్కునూరి అమ్మాఎత సాగర్. ఎంపీటీసీలు ఈదులకంటి లక్ష్మీపతి గౌడ్. జ్యోతి అరవింద్ నాయక్. మాజీ సర్పంచ్. కవిత శేఖర్ గౌడ. మోటో శ్రీశైలం. మాజీ ఎంపీటీసీ గడల మాధవి మల్లేష్. గిరి గాలయ్య. వరికుప్పల తిరుమలేష్. నడ్డి విజయ్ కుమార్. బేత జంగయ్య. ఇటికాల లక్ష్మారెడ్డి. లిక్కి సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ సార్.. ఈవీఎం మిషన్లు తనిఖీ చేసినట్లూ...

# హాస్టళ్లను ఏందుకు తనిఖీ చేయరు?

**• విద్యార్థుల ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యంగా వహించిన కొత్తగడి బాలికల రెసిడెన్షియల్ హాస్టల్ వార్డెన్ వెంటనే సస్పెండ్ చేయాలి • పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి వై. గీత**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి11)ఃజిల్లా అధికారులు ఈవీఎం మిషన్లు తనిఖీ చేసినట్టు హాస్టళ్లను ఏందుకు తనిఖీ చేయరని,కొత్తగాడి హాస్టల్ లో 300 మంది విద్యార్థులు అనారోగ్యానికి గురైతే అధికారులు స్పందించరా అంటూ పి ఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి వై. గీత ప్రశ్నించారు.అధికారులకు ఎలక్షన్ల మీద ఉన్న శ్రద్ధ విద్యార్థుల భవిష్యత్తు మీద లేదా అంటూ మండిపడ్డారు. విద్యార్థుల ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన కొత్తగాడి బాలికల రెసిడెన్షియల్ హాస్టల్ వార్డెన్ వెంటనే సస్పెండ్ చేయాలి ఆమె డిమాండ్ చేశారు.కొత్తగడి బాలికల రెసిడెన్షియల్ వసతి గృహంలో తరచుగా జరుగుతున్న సంఘటనల పట్ల ఉన్నత అధికారులు ఎందుకు స్పందించడం లేదన్నారు.గత పది సంవత్సరాలుగా బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థి సంఘాలని అణిచివేయాలని వసతి గృహాల్లోకి విద్యార్థి సంఘాలను, ప్రజాసంఘాలను,మీడియాను అనుమతించక పోవడం వల్లనే ఇలాంటి పరిస్థితులు నెలకొన్నాయన్నారు. వసతి గృహాలలో జరిగే అవినీతి అక్రమాలు బయటపడకూడదని ఆంక్షలు పేరుతో తల్లిదండ్రులను, విద్యార్థి సంఘాలను,మీడియాను హాస్టల్లోకి రానివ్వకుండా అడ్డుకున్నారని ఆరోపించారు. కొత్తగాడి రెసిడెన్షియల్లో కొన్ని రోజుల క్రితం ఒక బాలిక మృతి చెందగా అనారోగ్య కారణాలు చెప్పి తప్పించుకున్న అధికారులు ఇప్పుడు 300 మంది విద్యార్థులు ఒకేసారి జాండీస్ బారిన పడటానికి గల కారణాలేమిటో చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు.జిల్లా కలెక్టర్‌కు ఈవీఎం మిషన్లే తనిఖీ చేస్తారా వసతి గృహాల వైపు చూడరా పరీక్షల సమయంలో విద్యార్థుల అనారోగ్యం పాలు అవుతుంటే వారి భవిష్యత్తు ఏమిటి? ఉన్నతాధికారులు వెంటనే స్పందించి వసతిగృహం తనిఖీ చేయాలన్నారు.అదే విధంగా కొత్తగాడి హాస్టల్ వార్డెన్ ను వెంటనే సస్పెండ్ చేయాలని, లేకుంటే పిఓడబ్ల్యూ ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని ఆమె హెచ్చరించారు.

# ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాల కూల్చివేత



ఘట్‌కేసర్, మేజర్ న్యూస (ఫిబ్రవరి, 11):ప్రభుత్వ ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలు చేపడితే ఉపేక్షించేది లేదని చౌదరిగూడ గ్రామపంచాయతీ కార్యదర్శి శశి కుమార్ అన్నారు. మండలంలోని చౌదరిగూడ గ్రామం సర్వేనెంబర్ 869 లో చేపట్టిన అక్రమ కట్టడాలను ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, గ్రామ ప్రత్యేక అధికారి పద్మజారాణి ఆదేశాలతో ఆదివారం కార్యదర్శి శశి కుమార్ ఆధ్వర్యంలో జెసిబి సహాయంతో కూల్చివేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## దావూద్ ఖాన్ గూడ సర్వే నెంబర్ 2 భూ బాధితుల భూములను సందర్శించిన కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్(ఫిబ్రవరి 11); బడంగ్పేట్ లోని దావూద్ ఖాన్ గూడ సర్వే నెంబర్ 2 భూ బాధితుల భూములను కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి సందర్శించారు. ఆదివారం భూ బాధితుల ఉద్దేశించి కిచ్చేన్న గారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.... కొన్ని సంవత్సరాలుగా మీకు అన్యాయం జరిగిందని తెలిసిందని ఈ భూములను భారత రాష్ట్ర సమితి నాయకులు కబ్జా చేసి ఇండ్లు కట్టు కున్నారని తన దృష్టికి వచ్చిందని వెంటనే వాటిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భూ బాధితులు కర్రే రమేష్, గుడ్ల శ్రీనివాస్ , రొడ్డ యాదయ్య, రోడ్డ సత్తయ్య, గుడ్ల రాములు, క ర్రే ముత్యాలు, గుడ్ల మహేందర్, క ర్రె ముత్యాలయ్య రో డ్డ బిక్షమయ్య, పుట్టగాళ్ళ రాజకుమార్, రొడ్డ లోకేష్, రోడ్డ నర్సింగ్ రోడ్డ అంజమ్మ పుట్టగాళ్ల ఎల్లమ్మ, శ్రీశైలం మురళి పుట్ట గాళ్ల జంగయ్య హరినాథ్ తమ తమ బాధలు వివరించారు. ఈ కార్యక్రమంలో బిఎంసి మేయర్ చిగిరింత నరసింహారెడ్డి కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్ద బావి సుదర్శన్ రెడ్డి, రాళ్ల గూడెం శ్రీనివాసరెడ్డి జైహింద్ ఎర్ర బాల్ లింగం జంగయ్య బోయపల్లి గోవర్ధన్ రెడ్డి గట్టు బాలకృష్ణ సామా వరుణ్ రెడ్డి పెద్దబావి సమరసింహారెడ్డి నగ నందీశ్వర్ రెడ్డి సూర్ణగంటి విజయకుమార్ బొల్లాపల్లి కుమార్ ఉమేష్ చెప్పాల జంగయ్య పెద్దబావి బాబు పుట్టగాళ్ల భాస్కర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హైవేపై ఘోర రోడ్డు ప్రమాదం

**• బైకును ఢీ కొన్న లారీ**
**• ముగ్గురికి తీవ్రంగా గాయాలు**



పరిగి రూరల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 11)ః పరిగి మండలం గడిసింగాపూర్ గ్రామం సమీపంలో బీజాపూర్ జాతీయ రహదారి పైన బైకును ఢీకొన్న సంగటనలో ముగ్గురికి తీవ్రమైన గాయాలైనాయి. పూడూరు మండలం గూడూరు గ్రామానికి చెందిన కోపూరు శ్రీనివాస్ (35) అతని కుమారుడు రిషి (10) అదే గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ గంజి శ్రీనివాస్ (40) వీరు ముగ్గురు కలిసి కొవ్వూరు శ్రీనివాస్ కుమారుడికి గురుకుల పాఠశాలలో ఎంట్రన్స్ పరీక్ష రాయించుటకు తాండూరుకు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. పరీక్ష ముగించుకొని ఇంటికి వస్తుండగా మార్గమధ్యలో





బీజాపూర్ హైవేపై గడిసింగాపూర్ గ్రామ సమీపాన పరిగి నుండి వస్తున్న లారీ ఢీ కొట్టింది. మహారాష్ట్రకు చెందిన ఎంఎచ్ 36 ఎక్స్ 3673 నెంబర్ గల లారీ ఢీ కొనగా ఈ ప్రమాదంలో ఇద్దరి కాళ్లు పూర్తిగా నుజ్జు నుజ్జు అయ్యాయి. కొవ్వూరు శ్రీనివాస్ కుమారుని యొక్క కాలుకు తీవ్రంగా గాయాలైనాయి. వీరిని ప్రభుత్వ అంబులెన్స్‌లో పరిగి ప్రభుత్వ తరలించారు.

# మేడిపల్లిలో ఆర్ఎస్ఎస్ ఉప్పల్ బాగ్ మహా సాంఘిక్




మేడిపల్లి మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 11)ః రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాల నేపథ్యంలో ఆదివారం మేడిపల్లి ఏవి గ్రౌండ్ లో బాగ్ మహా సాంఘిక్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మెరీడియన్ స్కూల్, ఉప్పల్ క్యాంపస్, డైరెక్టర్– అల్ల దీప్ కరణ్ రెడ్డి హాజరై అనంతరం ఆయన మాట్లాడుతూ... ఆర్ఎస్ఎస్ ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నదని, కరోనా లాంటి విపత్తు సమయంలో సేవ కార్యక్రమాలు చేసిందని అటువంటి సంస్థ నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరు కావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా విచ్చేసిన ఆర్ఎస్ఎస్ తెలంగాణ రాష్ట్ర, ప్రాంత ప్రచారక్ లు లింగం, శ్రీధర్ మాట్లాడుతూ... గత 99 సంవత్సరాలుగా ఆర్ఎస్ఎస్ వేలాదిమంది కార్యకర్తల తపస్సు కారణంగా ప్రస్తుతం సమాజంలో ఎంతో మార్పు వచ్చిందని, హిందువులు గర్వంగా నేను హిందువునని చెప్పుకునే స్థితిలో ఉన్నామన్నారు. శాఖలో ప్రతినిత్యం సంస్కారాలను అలవర్చుకుంటూ స్వయం సేవకులు అనేక జీవన రంగాలలో పనిచేస్తున్నారని, గతివిదుల పేరుతో సమాజంలో పర్యావరణ పరిరక్షణ, గో సేవ, కుటుంబ సంబంధాలు, ధర్మజాగరణ, సామాజిక సామరస్యత గ్రామ,బస్తీల వికాసం కొరకు పని చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వాలు మారినంత మాత్రానే సమాజంలో మార్పు రాదని, వ్యక్తి మార్పు ద్వారా మాత్రమే సమాజం మారుతుందని చెప్పారు. స్వయం సేవకులు ప్రతి బస్తీలో కుల, ప్రాంత మరియు భాషా భేదాలు లేకుండా ప్రతినిత్యము ఒక గంట సేపు కలుసుకొని శాఖ ద్వారా ప్రతి వ్యక్తిలో సంస్కారాలు నిర్మాణం చేయడం కొరకు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ గత 99 సంవత్సరాలుగా పనిచేస్తుందని అన్నారు.

# జడ్పీటీసీ కోట్ల మహిపాల్ తస్మాత్ జాగ్రత్త

● కాంగ్రెస్ నాయకులు తిమ్మ రెడ్డిపల్లి నరసింహ



దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 11)ః దౌల్తాబాద్ జడ్పీటీసీ కోట్ల మహిపాల్‌కు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శించే స్థాయి లేదని కాంగ్రెస్ నాయకులు తిమ్మ రెడ్డిపల్లి నరసింహ అన్నారు. దౌల్తాబాద్ మండల అభివృద్ధి కోసము ప్రణాళికలు సిద్ధం చెయి కానీ లేని పోని విమర్శలు చేసి ఏదో సాధించాను అనుకుంటే నీ భ్రమ అని హెచ్చరించారు. మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి శంకుస్థాపలకే పరిమితమయ్యారనీ కొడంగల్ నియోజకవర్గాన్ని ఇక్కడ కూడా అభివృద్ధి చేయలేరు అని అన్నారు. మళ్లీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచితమైన వ్యాఖ్యలు చేస్తే భవిష్యత్తులో సహించేది లేదన్నారు.

# ఓ మహిళ అదృశ్యం

భర్త ఫిర్యాదుతో కేసు నమోదు ఎస్ఐ విట్టల్ రెడ్డి వెల్లడి



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 11)ః దవఖానకు వెళ్తానని భర్తకు చెప్పి ఇంటి నుంచి ఓ మహిళ అదృశ్యమై సంఘటన కరణ్‌కోట్ పోలీస్‌స్టేషన్‌లో చోటు చేసుకుంది. కరణ్ కోట్ ఎస్ఐ విఠల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... తాండూరు డివిజన్ కోడంగల్ మండలం రుద్రారం గ్రామానికి చెందిన ఆడి ఆశప్పతో గత 20 ఏళ్ల క్రితం లక్ష్మీ (30) అనే మహిళతో వివాహం జరిగింది. గత 6 ఏండ్ల నుంచి ఆశప్ప అతని భార్య లక్ష్మీ తాండూరు మండలం గౌతాపూర్‌లోని నాగేశ్వర్ రావుకు పాలిషింగ్ కంపెనీలో పాలిష్ మిషన్లు నడుపుతూ పనిచేస్తున్నారు. వీరికి ఇద్దరు కొడుకులు. లక్ష్మీ 9వ తేదీన ఆసుపత్రికి వెళతానని చెప్పి తాండూరుకు బయల్దేరింది. సాయంత్రమైనా తిరిగి ఇంటికి రాకపోవడంతో తాండూరు పట్టణంలోని వివిధ ఆసుపత్రిలో, తెలిసిన వారి వద్ద, బంధువుల వద్ద విచారించినా ఫలితం లేకపోవడంతో భర్త ఆశప్ప ఆదివారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. తప్పిపోయిన లక్ష్మీ ఒంటిపై లేత ఎరుపు రంగు చీర, ధరించి ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

# కొత్తగడి హాస్టల్‌ను సందర్శించిన చైర్‌పర్సన్, పట్టణ అధ్యక్షులు



హాస్టల్‌ను సందర్శించిన చైర్‌పర్సన్, పట్టణ అధ్యక్షులు

వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 11)ః వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని కొత్తగడి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు జాండిస్ వ్యాధికి గురై ఇబ్బంది పడుతున్నారని వివిధ వార్త పత్రికలలో వచ్చిన వార్తకు స్పందించి మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల రమేష్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కౌన్సిలర్ అర్ద సుధాకర్‌రెడ్డిలు సందర్శించారు. అక్కడ ఉన్న విద్యార్థులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. హాస్టల్‌లో పారిశుధ్య సమస్యలను గుర్తించిన వారు స్పెషల్ డ్రైవ్ పెట్టి పారిశుద్ధ్య పనులు వెంటనే పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అలాగే విద్యార్థుల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించరాదని యాజమాన్యాన్ని ప్రశ్నించారు. ప్రస్తుతానికి విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కౌన్సిలర్లు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# నూతన సీఐ శ్రీనివాస్‌సి కలిసిన దోమ మండల నాయకులు



దోమ, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 11)ః పరిగి సిఐగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్‌ని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలి విజయకుమార్ రెడ్డి, మహ్మదాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులునారాయణ ఈ కార్యక్రమంలో దోమ మండల కాంగ్రెస్ నాయకుల రమేష్ గౌడ్, శ్రీనివాస్, మహ్మదాబాద్ సొసైటీ డైరెక్టర్ ఈసా,తదితరులు పాలుగోన్నారు.

## మేడ్చల్ మండల, పురపాలక మూన్నూరు కాపు నూతన కార్యవర్గం ఎన్నిక



మేడ్చల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 11) : మేడ్చల్ మండల, మున్సిపల్ పరిధిలోని మూన్నురు కాపు కుల నూతన కార్యవర్గంను మేడ్చల్ పట్టణంలోని రాయల్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కులస్థులు పాల్గొని కుల ఆభ్యున్నతి కోసం సంఘటితంగా పోరాటం చేయాలని కోరారు. మండల కమిటీ అధ్యక్షుడిగా ఆకుల సురేష్ పటేల్ (బండమాదారం), ప్రధాన కార్యదర్శిగా బాలగిరి పాండు (రాజబోల్లారం), సలహదారులుగా ఈశ్వరయ్య, పాండు, సహాయ కార్యదర్శులుగా విష్ణు(గౌడవెల్లి), కె. వెంకటేష్ (అత్వెల్లి), కోశాధికారిగా గర్దాస్ నరేందర్, కార్యనిర్వహక కార్యదర్శిగా దాత మల్లేష్, యూత్ అధ్యక్షులుగా నాగుల రాజేష్, ప్రధాన కార్యదర్శిగా నాగరాజు (గుండ్లపోచంపల్లి), ఉపాధ్యక్షులుగా సంతోష్ (మైసిరెడ్డిపల్లి), మండల భూజంగం(అత్వెల్లి)లను ఎన్నుకున్నారు. మేడ్చల్ పట్టణ కమిటీ అధ్యక్షుడిగా పూర్ణచంద్రరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ లుగా తోటరాజు, ప్రభాకర్, ప్రధాన కార్యదర్శిగా రాంగోపాల్, కోశాధికారిగా మండల మురళీధర్, ఉపాధ్యక్షులుగా నాగరాజు, సురేష్ కార్యదర్శులుగా తిరుమలేష్, మహేష్, రఘురాం, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో కుల సంఘం నాయకులు వినోద్ కుమార్, ప్రకాష్, విష్ణుజగతి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం

★ ఉచిత వైద్య శిభిరాన్ని ప్రారంభించిన కార్పొరేటర్ కౌడే పోచయ్య



వైద్య శిభిరాన్ని ప్రారంభిస్తున్న కార్పోరే టర్ కౌడే పోచయ్య

మేడిపల్లి మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 11)ః పీర్జాదిగూడ నగరపాలక సంస్థ 20వ డివిజన్ పరిధిలోని కమల హాస్పిటల్ ఆధ్వర్యంలోఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి కార్పొరేటర్ కౌడే పోచయ్య ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలకు ఉచిత వైద్య శిబిరాన్ని కమల ఆసుపత్రి ఆధ్వర్యంలో అందించడం అభినందనీయమని అన్నారు. వైద్య పరీక్షల్లో భాగంగా బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేసి సుమారు 250 మందికిపైగా క్యాంపుకు రావడంతో వారికి వైద పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమల హాస్పటల్ డాక్టర్. ఆశా కుమారి, హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ జోగు నవీన్ కుమార్, తుంగ ఉపేందర్ హాస్పిటల్స్ సిబ్బంది, కాలనీ సీనియర్ సిటిజన్స్ జె లక్ష్మారెడ్డి,ఎం లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాఘవ నాయక్‌కు వరించిన జాతీయ స్థాయి అవార్డు



అవార్డును అందుకుంటున్న రాఘవ నాయక్

వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 11)ః తిరుపతిలో బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో ఏడవ జాతీయ స్థాయి కాన్ఫిరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అనేక రంగంలో జాతీయస్థాయి అవార్డులను ప్రధాన ఉత్సవం చేశారు. బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ, కర్ణాటక రచయిత్రి వెంకమ్మ, రచయిత సినిమా గాయకుడు మిట్టపల్లి సురేందర్ చేతుల మీదుగా ఈ అవార్డులను ప్రధానం చేశారు. ఇందులో భాగంగా అఖిల భారతీయ గిరిజన రాష్ట్ర అధ్యక్షులు కే. రాఘవ నాయక్‌కి బంజారా ఆరోగ్య దైవం సంతు శ్రీ సేవాలాల్ మహారాజ్ జాతీయస్థాయి అవార్డు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వికారాబాద్ జిల్లాకు చెందినటువంటి ఉద్యమ నాయకుడు పెండ్యాల అనంతయ్య, వికారాబాద్ జిల్లా నవపేట్ మండలము ఎంఈఓ గోపాల్, కళాకారుడు టేకు పెంటయ్య పాల్గొన్నారు.

# ప్రజాసేవ చేయాలన్న సంకల్పానికి పదవులతో నిమిత్తం లేదు

## - కొల్కులపల్లి సర్పంచ్ భట్టు అనురాధరెడ్డి సత్కార సభలో ఏఎంసి మాజీ చైర్మన్ బి.కె.ఆర్





మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 11): ప్రజలకు మంచిచేయాలన్న తపన, నిస్వార్ధంగా సేవ చేయాలన్న సంకల్పం ఉన్న వారికి పదవులతో నిమిత్తం ఉండదని మాడ్గుల మండలం కొల్కులపల్లి ఎంపిటిసి సభ్యులు, ఏఎంసి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి అన్నారు. అనునిత్యం ప్రజాశ్రేయస్సే లక్ష్యంగా పనిచేసినవారికి పార్టీలు, సంఘాలకు అతీతంగా ప్రజలంతా అండగా నిలుస్తారని ఆయన పేర్కొన్నారు. కొల్కులపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ భట్టు అనురాధరెడ్డి ఇటీవలే 5యేండ్లపదవీబాధ్యతలు పూర్తిచేసుకోవడాన్ని పురస్కరించుకొని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులతో పాటు మల్లు అనంతరాములు కాలనీవాసులవాసుల ఆధ్వర్యంలో వేరువేరుగా సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అనురాధరెడ్డి, ఎంపిటిసి సభ్యులు భట్టు కిషన్‌రెడ్డి,మాజీ ఉపసర్పంచ్, పాలకవర్గసభ్యులను వారు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎంపిటిసి సభ్యులు బికెఆర్ మాట్లాడుతూ గత 5యేండ్ల కాలంగా సర్పంచ్‌లు అనేక ఇబ్బందులు ఎదుర్కొని ప్రజలకు సేవలందించారని, ప్రజాశ్రేయస్సే లక్ష్యంగా ప్రభుత్వం నుండి సకాలంలో బిల్లులు అంకున్నా సొంత నిధులు, ప్రైవేటు వ్యక్తుల వద్ద అప్పులు తెచ్చి సైతం ప్రభుత్వం నిర్ధేశించిన అభివృద్ధి పనులు పూర్తిచేసి ఇబ్బందులకు గురైనట్లు తెలిపారు. నేటి కాంగ్రెస్ ప్రభుత్వం సర్పంచ్‌లు ఎదుర్కొన్న ఇబ్బందులను గుర్తించి అందరికి న్యాయం చేసేలా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులుగా ఎన్నికైనప్పటినుండి పదవీకాలం ముగిసేనాటికి అనేక అగచాట్లను అధిగమించి అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సర్పంచ్‌లు గ్రామస్థుల హృదయాల్లో చెరగని ముద్రవేసుకున్నారని కిషన్‌రెడ్డి తెలిపారు. మాజీ సర్పంచ్, పాలకవర్గసభ్యులకు నిర్వహించిన సత్కార కార్యక్రమంలో వందుమాతరం ఫౌండేషన్ అధ్యక్షులు భట్టు నర్సిరెడ్డి, గ్రామ మదర్‌థెరిస్సా యూత్ అసోసియేషన్ సభ్యులు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గెలుపుతోనే ఉమ్మడి పాలమూరు అభివృద్ధి

## - రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు చల్లా నర్సింహ్మారెడ్డి





నందిగామ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 11): ప్రజాసమస్యలపై సంపూర్ణ అవగాహన, సాధించగల పట్టు కలిగిన మహబూబ్‌నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి, సిడబ్లుసి ప్రత్యేక ఆహ్వానితులు, ఏఐసిసి కార్యదర్శి డాక్టర్ చల్లా వంశీచంద్‌రెడ్డి గెలుపుతోనే ఉమ్మడి పాలమూరు అన్నివిధాలుగా అభివృద్ధి చెందుతుందని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు చల్లా నర్సింహ్మారెడ్డి అన్నారు. విద్యార్థి దశనుండి అంచెలంచెలుగా జాతీయస్థాయికి ఎదిగిన వంశీచంద్‌రెడ్డి ఉమ్మడి పాలమూరు జిల్లాలోని అన్ని మండలాల ప్రజలకు అండగా నిలుస్తూ వారి అభిమాన నాయకుడుగా ప్రత్యేక గుర్తింపు పొందారని నర్సింహ్మారెడ్డి కొనియాడారు. ఏఐసిసి కార్యదర్శి వంశీచంద్‌రెడ్డి చేపట్టిన పాలమూరు న్యాయయాత్ర ఆదివారం నందిగామ మండలం చేగుర్ గ్రామంలో మధ్యాహ్న విరామ అనంతరం ప్రారంభమైంది. ఈ సందర్భంగా న్యాయయాత్రలో డిసిసి అధ్యక్షులు చల్లా నర్సింహ్మారెడ్డి, షాదగ్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, కాంగ్రెస్ అగ్రనాయకులతో కలిసి పాల్గొని వంశీచంద్‌రెడ్డిని శాలువాతో సత్కరించి న్యాయయాత్రకు స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏఐసిసి నేత, ఎంపీ రాహుల్ గాంధీ జనవరి 14 ఆదివారం మణిపూర్‌లోని తౌబాల్ జిల్లా నుంచి భారత్ జోడో న్యాయ్ యాత్రను ప్రారంభించగా దాన్ని స్ఫూర్తిగా తీసుకొని వంశీచంద్‌రెడ్డి పాలమూరు న్యాయాత్రకు శ్రీకారం చుట్టారని తెలిపారు. బడుగు , బలహీనవర్గాల అభ్యున్నతికి అహర్నిషలు కృషిచేసిన వంశీచంద్‌రెడ్డి తన రాజకీయజీవితంలో మచ్చలేని నాయకులుగా గుర్తింపుపొందినట్లు తెలిపారు. అనంతరం చల్లా వంశీదర్ రెడ్డి మాట్లాడుతూ రాహుల్ గాంధీ లాంటి నాయకులు అవసరం అని, మోడీ లాంటి నిరంకుశ పాలకులకు ప్రధాన మంత్రి పదవి నుండి దినీపేటందుకు వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలందరూ ఓట్లు వేయాలని కోరారు. తనను ఎంపిగా గెలిపిస్తే మహబూబ్‌నగర్ జిల్లా అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని తెలిపారు. ఈ క్రమంలో షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి, షాద్‌నగర్ ప్రస్తుత ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, కొత్తూరు మాజీ జడ్‌పిటిసి శ్యామ్‌సుందర్‌రెడ్డి, నందిగామ మండల పరిషత్ అధ్యక్షురాలు ప్రియాంకశివశంకర్‌గౌడ్, నియోజకవర్గంలోని వివిధ మండలాల కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారతీయ కళ సంస్కృతి యొక్క వారసత్వం - సృజనాత్మకతకు నిదర్శనం

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: సంగమం 2024 శిబులాల్ ఫ్యామిలీ ఫిలాంత్రోపిక్ ఇనిషియేటివ్స్ (ఎస్ఎఫ్పిఐ)– ధృఎపద్ మాస్ట్రో పండిట్ కిరీట్ సింగ్, సుఖద్ మాణిక్ ముండే, ఉదయ్ భవాల్కర్ తో కలిసి సంగమం యొక్క ఏడవ ఎడిషన్ ను బెంగళూరు లోని సెయింట్ జాన్స్ ఆడిటోరియంలో నిర్వహించింది. బెంగుళూరులోని వివిధ ప్రాంతాల నుండి వచ్చి పండిట్ ను కలిసిన శాస్త్రీయ సంగీత ఆరాధకులు ప్రత్యక్ష ధృఎపద్ ప్రదర్శనను తిలకించారు. ఉదయ్ భల్వాల్కర్ అతని బ్రా ఎందం.అగ్రశ్రేణి ధ్రుపద్ గాత్ర విద్వాంసులుగా ప్రసిద్ధి చెందిన పండిట్ ఉదయ్ ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న గుర్తింపు, ప్రజాదరణ, వునరుజ్జీవనంలో బలమైన ఎదిగిన శక్తి. అతను ఉస్తాద్ జియా ఫరీదుద్దీన్ దాగర్ (గాత్రం) ఉస్తాద్ జియా మొహియుద్దీన్ దాగర్ (రుద్ర–వీణ) యొక్క శిష్యుడు,ధృఎపద్ సంప్రదాయానికి మహోన్నతమైన స్తంభాలు. పండిట్ స్వరంలో, రాగంలో లీనమైనప్పుడు స్వయం కరిగిపోతుందని, సంగీతం మాత్రమే మిగిలిపోతుందని ఉదయ్ జీ అభిప్రాయపడ్డారు. అతని ఆకర్షణీయమైన శైలి తో, పండిట్ ఉదయ్ తన కళారూపం ద్వారా అన్ని నేపథ్యాల ప్రేక్షకుల కు చేరువయ్యాడు, కమ్యూనికేట్ చేస్తాడు. 1985లో భోపాల్లో తన మొదటి ప్రదర్శన నుండి ఉదయ్ భారతదేశం, విదేశాలలో అనేక ప్రతిష్టాత్మకమైన పండుగలు కార్యక్రమాలలో ప్రదర్శన ఇచ్చాడు. సంగమం వ్యవస్థాపకులు కుమారి శిబులాల్,ఎస్డి శిబులాల్ సంగీతం పట్ల అపారమైన అభిరుచి నుండి జన్మించిన సంగమం భారతదేశ వారసత్వం, విభిన్న కళారూపాలను విస్తృఎత ప్రేక్షకులకు ప్రచారం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది, అదే సమయంలో మన సాంస్కృఎతిక వారసత్వంపై అవగాహన, పరిరక్షణను ప్రోత్సహిస్తుంది.

# విక్టోరి ప్లే గ్రౌండ్‌లో అనుభవంలేని వారిని ఇన్-ఛార్జీలుగా నియమించడం ఏంతవరకు సబబు-బద్దం సతీష్‌గౌడ్



అబిడ్స్ జోన్, మేజర్ న్యూస్ః గోషామహల్ నియోజకవర్గం ఇసామి యాబజార్‌లోని విక్టోరియా ప్లే గ్రౌండ్ నాడు ఇక్కడి క్రీడా కారులను అంతర్జా తీయ స్థాయి, జాతీయ స్థాయికి తీర్చిదిద్దిన ఘనత ఉందని, నేడు అంతటి పేరుగాంచిన ప్లే గ్రౌండ్‌కు సరియైన అనుభవంలేని వారిని ప్లే గ్రౌండ్ ఇన్‌ఛార్జీలుగా నియమించడం ఎంతవరకు సమం జసమని గోషామహల్ నియో జకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు,విక్టరీ ప్లే గ్రౌండ్ ప్లేయర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బద్దం సతీష్‌గౌడ్ తన ఆవేదనను వ్యక్తం చేశారు. బల్దియాలో రోజు రోజుకు క్రీడా విభాగం కుదించుకుపోతుందని, అనుభవంలేని వారిని ఇన్‌ఛార్జీలుగా నియమించడంవల్ల క్రీడకారులకు తప్పుడు సాంకేతాలు పోయే ప్రమాదం ఉందని,క్రీడలో తగిన అవగాహన ఉన్న వారినే ఇన్‌ఛార్జీగా నియమించేందుకు హైదరాబాద్ జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్‌గారు తగిన చొరవ తీసుకోవాలని ఆయన కోరారు. క్రీడల్లో మంచి అనుభవంగలవారిని ప్లే గ్రౌండ్‌కు ఇన్‌ఛార్జీగా నియమిస్తే, క్రీడాకారులుకూడ ఎంతో ఉత్సాహంతో పలు క్రీడల్లో తమ సత్తాను చాటిచెప్పి, నగరానికి జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో మంచి పేరు,ప్రతిష్టలు తీసుకువచ్చేందుకు తగిన అవకాశం ఉందని బద్దం సతీష్‌గౌడ్ ప్రత్యేకంగా రాష్ట్ర మంత్రివర్యులను కోరారు.

# దేశంలో వాలంటైన్స్ డేను వ్యతిరేకించాలి

## -బజరంగ్ సేనా రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మణ్‌రావు




అబిడ్స్ జోన్,మేజర్‌న్యూస్ఃఫిబ్రవరి,14వ తేదిన దేశంలో ప్రేమ పేరిట అమాయక యువతులను మభ్యపెట్టి మోసగించే వాలంటైన్స్ డేను దేశ మంతటా నిషేధించేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చొరవ తీసుకోవాలని బజరంగ్ సేనా రాష్ట్ర అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మణ్‌రావు డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యా లయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వాలంటైన్స్ డే పేరిట దేశంలో పాశ్చాత్య నాగరికతను ప్రొత్సహిస్తున్నారని,విదేశీ సంస్కృతిని పారద్రోలవల్సిన బాధ్యత నేటి యువతమీద ఉందన్నారు. ఈ సమావేశంలో సేనా ప్రతినిధులు మనోజ్,రజినీతోపాటు కార్యదర్శులు,సభ్యులు పాల్గొన్నారు.

# నైపుణ్యాభివృద్ధియే లక్ష్యం

సోమాజిగూడ,మేజర్ న్యూస్ :భారత ప్రభుత్వం యొక్క నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత మంత్రిత్వ శాఖ వారి సౌజన్యంతో ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్ మరియు డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్. ఏపీ ప్రొడక్టివిటీ కౌన్సిల్. ఆంధ్ర మరియు తెలంగాణ వారి ఆధ్వర్యంలో ఒక్కరోజు అవగాహన సదస్సు స్థానిక టూరిజం ప్లాజా లో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జస్టిస్ ఇవి వేణుగోపాల్ పాల్గొన్నారు. మరియు డైరెక్టర్ ఆఫ్ ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్ శాఖ తరవున ఆ శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీ నగేష్ , డైరెక్టరేట్ ఆఫ్ ఇండస్ట్రీస్ పరిశ్రమల శాఖ వారి తరవున జాయిన్ డైరెక్టర్ ఎంఎస్సీ మీ మధుకర్ బాబు లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రొడక్టివిటీ కౌన్సిల్ ఫర్ ఏపీ అండ్ తెలంగాణ వారు నిర్వహించారు. ప్రొడక్టివిటీ కౌన్సిల్ తరవున డాక్టర్ టి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం శ్రామిక శక్తిలో నైపుణ్యం అంతరాలను తగ్గించడం మరియు సమ్మిళిత అభివృఎద్ధిని ప్రోత్సహించడం లక్ష్యంగా ఒక సమగ్ర చొరవుగా కనిపిస్తుంది మరియు నైపుణ్యాభివృఎద్ధి సమగ్ర విధానాన్ని ప్రతిపాదిస్తుంది. ప్రారంభ ఉపన్యాసంలో కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం గురించి తెలుపుతూ డాక్టర్ టి శ్రీనివాస్ రఘు డైరెక్టర్ జనరల్ ప్రొడక్టివిటీ కౌన్సిల్ తెలంగాణ రాష్ట్రంలో. స్కిల్ గేప్స్ స్టడీ నిర్వహించి ఆ స్కిల్ గ్యాప్ స్టడీ లో పేర్కొన్న లక్ష్యాలు మరియు ప్రయోజనాలు ప్రశంసనీయమైనవని తెలిపారు. మరియు. శిక్షణ మెరుగైన ఉద్యోగ నియామకాలు. స్వయం ఉపాధి మరియు మెరుగైన ఉపాధి నైపుణ్యాల ప్రాధాన్యత. నైపుణ్యం కలిగిన మరియు ఉద్యోగానికి సిద్ధంగా ఉన్న శ్రామిక శక్తిని సృఎష్టించే లక్ష్యంతో సమలేఖనం అవుతుంది.

# మేడ్చల్ మున్సిపాలిటీలో అక్రమ కట్టడాల జోరు

- పట్టించుకోని మున్సిపల్ అధికారులు
- రెచ్చిపోతున్న బిల్డర్లు
- కట్టల మాటున అక్రమ కట్టడాలు
- మేడ్చల్‌లో పుట్టగొడుగుల్లా అక్రమ భవన నిర్మాణాలు
- ముడుపుల కోసమే అధికారుల మౌనం
- అధికారుల పర్యవేక్షణ కరవు
- టౌన్ ప్లానింగ్ సిబ్బంది వసూళ్ల జోరు

సామాన్యుడు చిన్న ఇల్లు కట్టుకుంటే సవాలక్ష నిబంధనలు పెట్టే అధికారులు.. బడాబాబులు అక్రమంగా భారీ భవంతులు నిర్మిస్తున్నా కన్నెత్తి చూడట్లేదు. మేడ్చల్ మున్సిపాలిటీలోని కొన్ని ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాలు జరుగుతుంటే అడ్డుకోవాల్సిన అధికారులు వారి జోలికి వెళ్లాలంటేనే జంకుతున్నారు. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా పదుల సంఖ్యలో పుట్టగొడుగుల్లా అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయి. జీప్లస్ టూకి అనుమతులు తీసుకొని ఎలాంటి నిబంధనలు పాటించకుండా రోడ్డును సైతం ఆక్రమించుకొని సెల్లార్లను తవ్వి జీ ప్లస్ 3 పెంట్ హౌస్, జీ ప్లస్ 4 పెంట్ హౌస్ నిర్మాణాలు చేపడుతున్నారు. ఈ క్రమంలోనే మేడ్చల్ పట్టణంలో అక్రమ నిర్మాణాల జోరు కొనసాగుతుంది. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి నిర్మిస్తున్న అక్రమ భవన నిర్మాణాలను అరికట్టడంలో మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు సైతం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.






మేడ్చల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 11) :మేడ్చల్ మున్సిపాలిటిలోని పలు ప్రాంతాల్లో అక్రమ భవనాలు యదేచ్ఛగా నిర్మిస్తున్నప్పటికి మేడ్చల్ మున్సిపాలిటి టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. అయితే ఈ అక్రమ భవనాలు, అక్రమంగా నిర్మించడంతో బిల్డర్లు రెచ్చిపోయి మున్సిపాలిటీ అనుమతి లేకపోయినప్పటికి నాలుగు అంతస్థులకు పైగా భవనాలు నిర్మిస్తున్నారు. బిల్డర్లు తమ అమౌంట్ ప్రైవేటు వ్యక్తుల నుంచి ఇల్లు ఇంత నిర్మిస్తాం. ఇన్ని ఫీట్లకు ఇన్ని డబ్బులు అవుతాయి. మున్సిపాలిటీ పర్మిషన్‌తో పని లేదని బిల్డర్లు భవన నిర్మాణ యజమానులను బుకాయించి డబ్బులు వసూలు చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ముందుగా డబ్బులు తీసుకుని అక్రమ భవనాలు నిర్మిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మున్సిపాలిటి అనుమతి తీసుకున్న తర్వాతనే భవనాలు నిర్మించాలి కానీ ఇవేమి లేకుండానే వారి ఇష్టానుసారంగా నిర్మిస్తున్నారు. అక్రమ భవనాలు నిర్మిస్తే కఠిన చర్యలు తప్పవని మున్సిపాలిటి అధికారులు హెచ్చరిస్తున్నప్పటికీ బిల్డర్లు తమ ఇష్టానుసారంగా నిర్మిస్తున్నారు. మున్సిపాలిటిలో అనుమతి లేకున్నా నిబందనలు అతిక్రమించిన అనుమతి ప్రకారం ఇంటి నిర్మాణాలు చేపట్టక పోయిన మూడు రోజుల్లోనే ఆ నిర్మాణాలు నేలమట్టమే. గతంలో అనుమతుల తో ఇళ్ల నిర్మాణం చేపట్టిన నిర్మాణంపై మరొకటి నిర్మిస్తే చెల్లదు. గృహ నిర్మా ణం అనుమతి కోసం దరఖాస్తు చేసుకున్న 15 రోజుల్లో అనుమతి రాకుంటే వచ్చినట్లు భావించి ఇళ్లు నిర్మాణం చేపట్టిన, అనుమతులు లేకుండా ఇళ్ల నిర్మాణం చేపడుతున్న సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరి స్తున్నారు. టీఎస్ బీపాస్ (భవన అనుమతి స్వీయ ధ్రువీకరణ వ్యవస్థ) ను గత ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఈ చట్టాన్ని అమలు చేయాలని గత, ప్రస్తుత జిల్లా కలెక్టర్లు అదేశిస్తున్నప్పటికి కిందిస్థాయి అధికారులు జిల్లా కలెక్టర్ ఆదేశాలను అమలుపర్చడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. ప్లాటుకు సంబంధించిన అన్ని ధ్రువీ కరణ పత్రాలు ఉంటే సత్వరమే అనుమతులు ఇస్తారు. ఆర్అండి అధికారులు స్థలాన్ని పరిశీలించి టౌన్ ప్లానింగ్ సిబ్బంది ధ్రువీకరణ పత్రాల పరిశీలన చేసి అన్ని సవ్యంగా ఉంటే మున్సిపల్ కమిషనర్ లాగిన్‌కు పంపించి ఇంటి నిర్మాణంకు అనుమతి మంజూరు చేస్తారు. అనుమతి ఒకటి పొంది మరో రకంగా ఇష్టానుసారంగా నిర్మించుకుంటే వాటిని కూల్చివేసేందుకు గతంలో ఏర్పాటు చేసిన టాస్క్ ఫోర్స్ కమిటికి అధికారం ప్రభుత్వం ఇచ్చింది. అనుమతి పొందిన ప్లాన్ ప్రకారం కాకుండా చట్టవిరుద్దంగా ఇళ్ల నిర్మాణం జరిగితే మూడు రోజుల్లోనే ఆ ఇంటి నిర్మాణం కూల్చివేస్తారు. ఆస్తి విలువలో 25 శాతం భవననిర్మాణం యజమాని నుంచి వసూలు చేస్తారు. దీంతో పాటు మూడేళ్ల జైలు శిక్ష సైతం వేయడానికి అధికారాలు ఇచ్చారు.

ఎల్ఆర్ఎస్ అనుమతులు లేకుండా నిర్మాణం చేపడితే నిషేధిత ఆస్తి జాబితాల్లో దాన్ని చేర్చి విద్యుత్, నల్లా కనెక్షన్ తో పాటు ప్రభుత్వం కల్పిస్తున్న ఇతర సేవలను నిలిపివేస్తారు. ఇళ్లను తనిఖీ చేసేందుకు వెళ్లినపప్పుడు అనుమతులు అతిక్రమించి ఫోటోలు తీసి వీడియో రికార్డు చేసి పంచనామా చేస్తారు. ఇలా కాకుండానే మేడ్చల్ మున్సిపాలిటిలోని ప్రాంతాల్లో అనుమతికి



మించిన భవనాలు నిర్మిస్తున్నారు. అంతస్థులకు అనుమతులు ఉండిపై అంతస్థులో అనుమతి లేకున్నప్పటికి బిల డ్డర్లు నిర్మాణం చేపడుతున్నారు. మేడ్చల్ మున్సిపల్ పరిధిలో పదుల సంఖ్యలో బహుళ అంతస్థుల భవనాలు అక్రమంగా నిర్మిస్తున్నారని సదరు శాఖ కింది స్థాయి సిబ్బంది తెలపడం ఆశ్చర్యం. మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని బిల్డర్లు అక్రమ భవన నిర్మాణాలను యదేచ్ఛగా నిర్మిస్తున్నారు. మున్సిపల్ టౌన్ ప్లానిం గ్ అధికారులను మచ్చిక చేసుకుని ఇష్టానుసారంగా భవనాలు నిర్మిస్తు న్నారు. ఇప్పటికైన మేడ్చల్ జిల్లా కలెక్టర్, మేడ్చల్ స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్, మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ చొరవ తీసుకుని అక్రమ భవన నిర్మాణాలను అరికట్టాలని పలువురు పట్టణ ప్రజలు కోరుతున్నారు.



...శివ,
జర్నలిస్ట్.





# రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానానికి.. నారపల్లిలో భూమి కేటాయించండి

- వివాదాల్లేని భూమి అనువైన ప్రాంతంలో ఉండగా..
- విశ్వవిద్యాలయాల భూములెందుకు దండగా
- ప్రభుత్వం జారీ చేసిన జీవో-55ను ఉపసంహరించుకోవాలి
- సీఎం రేవంత్ రెడ్డిని కోరిన కాంగ్రెస్ పార్టీ
- భువనగిరి మాజీ ఎమ్మెల్యే కొమ్మడి నర్సింహ్మారెడ్డి

ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్(ఫిబ్రవరి, 11):తెలంగాణ రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం నూతన భవన నిర్మాణాల కోసం నారపల్లిలో భూమి కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ భువనగిరి మాజీ ఎమ్మెల్యే, ప్రజా చైతన్య వేదిక కన్వీనర్ కొమ్మడి నర్సింహ్మ రెడ్డి సూచించారు. సీఎం రేవంత్ రెడ్డికి శనివారం బహిరంగ లేఖ రాసిన ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రస్తుతం హైకోర్టు నూతన భవన నిర్మాణం కోసం రంగారెడ్డి జిల్లా బుద్వేల్, ప్రేమావతిపేట గ్రామాల పరిధిలోని ప్రొ.జయశంకర్ తెలంగాణ స్టేట్ వ్యవసాయ విశ్వవిద్యాలయం, శ్రీ కొండ లక్ష్మణ్ తెలంగాణ స్టేట్ హార్టీకల్చర్ విశ్వవిద్యాలయాల ఆదీనంలోని సుమారు 100 ఎకరాల భూమిని కేటాయిస్తూ జీవో-55ను జారీ చేసిందని తెలిపారు. అయితే ఆ భూ కేటాయింపును నిరసిస్తూ అనేక విద్యార్థి, యువజన సంఘాలతో పాటు పర్యావరణ వేత్తలు ఆందోళన చేస్తున్న నేపథ్యంలో ఆ నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకొని మేడ్చల్ జిల్లా ఘట్కేసర్, మేడిపల్లి మండలాల పరిధిలోని నారపల్లి, చెంగిచెర్ల, మేడిపల్లి రెవెన్యూ గ్రామాలలో ఖాళీగా ఉన్న సుమారు 700 ఎకరాల ప్రభుత్వ భూమి (గుట్టల కంచె) ఉందని నర్సింహ్మారెడ్డి ప్రభుత్వానికి సూచించారు. అయితే ఈ 700 ఎకరాల ప్రభుత్వ భూమిలో సుమారు 300 ఎకరాల భూమిని రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం నిర్మాణం కోసం కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డికి సూచించారు. ఈ భూమి వరంగల్ జాతీయ రహదారి-163 అనుసరించి ఉండటంతో పాటు ఉప్పల్ %--% నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ ముగింపు ప్రాంతంలో, ఔటర్ రింగ్ రోడ్డకు, చర్లపల్లి రైల్వే జం..న్ కు, ఘట్కేసర్ రైల్వే స్టేషన్ కు సమీపంలో ఈ భూమి ఉంటుందని నర్సింహ్మారెడ్డి తెలిపారు. అలాగే భవిష్యత్తులో బీబీ నగర్ ఎయిమ్స్ వరకు మెట్రో విస్తరణ ప్రతిపాధన, మూసీ వెంట మెట్రో, రహదారుల విస్తరణ ప్రతిపాధనలను ప్రభుత్వం పరిశీలిస్తున్న నేపథ్యంలో ఈ ప్రాంతంలోని భూమి హైకోర్టు నిర్మాణంకు అత్యంత అనువుగా ఉంటుందని నర్సింహ్మ రెడ్డి తెలిపారు.

ఎలాంటి వాతావరణ కాలుష్యం లేకుండా ఎత్తైన ప్రదేశంలో ఈ భఊమి ఉండటం వలన ఈ ప్రాంతంలో హైకోర్టు భవన నిర్మాణమునకు చాలా అనుకూలముగా ఉంటుందన్నారు. గుట్టలకంచే పేరుతో ఉన్న 700 ప్రభుత్వ భూమిలో సుమారు 300 ఎకరాలను హైకోర్టుకు కేటాయించి ఇందులో 150 150 ఎకరాలను న్యాయస్థాన భవన నిర్మాణం కోసం, మరో 75 ఎకరములు న్యాయమూర్తుల నివాస సముదాయమునకు, మరో 75 ఎకరములు న్యాయస్థాన ఉద్యోగుల నివాస గృహ సముదాయమునకు కేటాయించడం అత్యంత ప్రజామోదయోగ్య నిర్ణయం అవుతుందని మాజీ ఎమ్మెల్యే కొమ్మడి నర్సింహ్మ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డిని కలిసి అభినందించడంతో పాటు హైకోర్టు నిర్మాణానికి నారపల్లిలో భూమిని కేటాయించాలని కోరుతానని నర్మింహ్మారెడ్డి తెలిపారు.

# ఏయూలో ముగిసిన డేటా డైనమో హ్యాకథాన్



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(ఫిబ్రవరి, 11):ఘట్కేసర్ మండలం వెంకటాపూర్ నిఅనురాగ్ విశ్వవిద్యాలయంలో రెండు రోజులు నిర్వహించిన డేటీ డైనమో 24-గంటల హ్యాకథాన్ ముగిసింది. ఈకార్యక్రమంలో 250 మంది విద్యార్థులు పాల్గొని రాష్ట్రంలోని ప్రతిష్టా త్మకమైన సంస్థలలో విభిన్న వద్యా నేపథ్యాల నుండి 6 ఇతివృత్తాలతో 78 బృందాలు ఏర్పాటు చేశారు. అత్యుత్త మైన ప్రాజెక్ట్ క్యూరేషియా-క్యూరింగ్ కోసం టెక్ మవెరిక్స్కి మొదటి బహుమతి అందించింది. హ్యాకథాన్లో వారి అసాధరణమైన సృజనాత్మకత, సాంకే తిక నైపుణ్యం మరియు అంకిత భావాన్ని గుర్తిస్తూ రూ. 12వేలు నగదు బహుమతి అందించడం జరిగింది. టెక్ వెడాస్‌వారికి మెచ్చుకోదగిన ప్రాజెక్ట్ హెరిటేజ్ వినియోగం కోసం రెండవ బహుమతిని క్లెయిమ్ చేసింది. వారి అసాధరణ ప్రయత్నాలు మరియు వినూత్న పరిష్కారాలకు గుర్తింపుగా ఐఎన్ఆర్ రూ.6వేలు నగదు బహుమతిని అందుకుంది. మూడవ బహుమతి ఫ్రిస్ట్ ఫ్రైస్ వారి అద్భుతమైన ప్రాజెక్ట్ ఈజెడ్‌లెర్నింగ్ కోసం నగదు బహుమతి అందిం చారు. ఈకార్యక్రమంలో అన్ని విధాలా సహకరించిన విద్యార్థులకు ప్రత్యేక జ్ఞాపికలను అందించారు. యూనివర్సిటీలో డేటా సైన్స్ విభాగాధిపతి డాక్టర్ ఎం. శ్రీదేవి హ్యాకథాన్ సందర్భంగా అందించిన ప్రాజెక్టుల నైపుణ్యం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమం ఇన్వర్టర్, మెంటర్ సీనియర్ సభ్యులు డాక్టర్ విజయేందర్ బుసిరెడ్డి, డీన్ డాక్టర్ జి. విష్ణుమూర్తి సమక్షంలో జరిగింది.